రిపోర్టర్లు కావలెను

తొలి సమయం

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న 'తొలి సమయం' మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది. రిపోర్టర్లు కావాలి.

ఇంకెందుకు ఆలస్యం...

9000689544, 7569944360 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.



దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి : 02 సంచిక : 248 శనివారం 20-09-2025 ఎడిటర్ వేముల అయోధ్య రాములు పేజీలు : 6 వెల : 5/-


# అంతిమంగా ఆదివాసీలదే విజయం

- సెప్టెంబర్ 28 బహిరంగ సభకు, 2017 జరిగిన సభ కంటే రెట్టింపు జనసమీకరణతో ఐక్యతను చాటాలని పిలుపు నిచ్చిన జాక్ ప్రతినిధులు
- శాంతియుతంగా, రాజ్యాంగబద్ధంగా, ప్రజాస్వామ్య పై గౌరవంగా న్యాయపోరాటం చేస్తున్నాం, ఆదివాసీలకు సబ్బండ సామాజిక వర్గాలు సపోర్ట్ చేస్తున్నారు
- ముఖ్యంగా ఆదివాసి యువత బాధ్యతగా భద్రాచలం భాహిరంగ సభను విజయవంతం చెయ్యాలి




4

"జరిగిన పోరాటాలు జరిగిన పోరాటాలన్నింటిలోనూ అంతిమంగా విజయం ఆదివాసీల దేనని, రాజ్యాంగ సవరణ జరుగలేదు 342 ఆర్టికల్ ద్వారా లంబాడాలు ఎస్టీ జాబితాలో చేరలేదు,అక్రమంగా ఎస్టీ జాబితాలో చొరబడి 49సంవత్సరాల నుండి 5వ షెడ్యూల్ చెందవలిసిన సమస్త రిజర్వేషన్ ఫలితాలు లంబాడాలు ఎగిరేసుకొని పోతున్నారని, చట్ట బద్ధతలేని లంబాడాలపై ఇది అంతిమ పోరాటం అని ఆదివాసి ఐక్య కార్యాచరణ సమితి చైర్మెన్ చుంచు రామకృష్ణ, మరియు తుడుదెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మైపతి అరుణ్ కుమార్ అన్నారు"



# బాలాకోట్ సమయంలో మనవాళ్లే అడిగారు..

- వాయుసేన చీఫ్
- బాలకోట్ దాడుల అనుభవంతోనే ' ఆపరేషన్ సిందూర్' విజయం
- గతంలో ఆధారాలు అడిగి విమర్శించారని గుర్తుచేసిన వాయుసేన చీఫ్
- ఈసారి రాజకీయ సంకల్పం బలంగా ఉందని స్పష్టం
- తొలిసారిగా త్రివిధ దళాల సంయుక్త ఆపరేషన్ పాక్ ఉగ్ర స్థావరాలపై కచ్చితత్వంతో దాడులు చేశామన్న ఐఏఎఫ్
- సివిల్ విమానాలు తిరుగుతున్నా లక్ష్యాలను ఛేదించామని వెల్లడి

2

## ఇందిరా మహిళా శక్తితో పేదరికం నిర్మూలన:మంత్రి సీతక్క



ఇందిరా మహిళా శక్తి ద్వారా పేదరికాన్ని నిర్మూలిస్తామని, మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే పేదరికం అంతం అవుతుందని పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా.దనసరి అనసూయ సీతక్క స్పష్టం చేశారు. హైటెక్ సిటీలోని ఇందిరా మహిళా శక్తి బజార్లో సరస్ మేళాను శుక్రవారం ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి ప్రాంగణాన్ని ఆరంభించిన మంత్రి సీతక్క వెంట స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, బాలల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డి, మహిళా అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ బండ్రు శోభ, వ్యవసాయ కమిషన్ సభ్యురాలు భవాని రెడ్డి, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, అదనపు సీఈవో

## పత్తి రైతులందరికీ కనీస మద్దతు ధర లభించాలి: మంత్రి తుమ్మల




**హైదరాబాద్:** పత్తి రైతులందరికీ కనీస మద్దతు ధర లభించే విధంగా అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 2025, -26 పత్తి మార్కెటింగ్ సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పత్తి ఉత్పత్తి, మార్కెట్ ధరల


మిగతా 2లో



2లో

## మణిపూర్‌లో సాయుధ ముఠా కాల్పులు

## తెలంగాణ నోట్లో ఆల్‌మట్టి



**హైదరాబాద్:** కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచి తెలంగాణ రైతాంగానికి మరణ శాసనం రాస్తుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో జల్సాలు చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు మండిపడ్డారు. ఆల్మట్టి డ్యాం ఎత్తును 519 అడుగుల నుంచి 524 అడుగులకు పెంచాలని మూడు రోజుల కిందట కర్ణాటక మంత్రిమండలి నిర్ణయం తీసుకుంటే దున్నపోతు మీద వాన పడ్డట్టుగా సిఎం రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని విరుచుకుపడ్డారు. కేవలం 100 టిఎంసీల కోసమే ఆల్మట్టి ఎత్తు పెంచడం



## ఫిరాయింపు ఎంఎల్ఏలకు మళ్లీ నోటీసులు

**హైదరాబాద్:** మీ పార్టీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరినట్లు మీ వద్ద ఇంకా ఏమైనా ఆధారాలు ఉన్నాయా?' అని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ బిఆర్ఎస్‌కు నోటీసు పంపించారు. అదే విధంగా ఫిరాయింపు ఎమ్మెల్యేలకు కూడా స్పీకర్ కార్యాలయం నుంచి శుక్రవారం నోటీసులు జారీ అయ్యాయి. తాము పార్టీ మారలేదు, బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నామని అనడానికి ఇంకా మీ వద్ద ఇంకా ఏమైనా ఆధారాలు ఉన్నాయని ఎమ్మెలకు పంపించిన నోటీసులలో

మిగతా 2లో

## బిసిలను మోసం చేసిన కాంగ్రెస్: తీన్మార్ మల్లన్న



2లో

# తెలంగాణలో కూడా ఓ ట్రంప్ ఉండేవాడు

సౌకర్యాలను కల్పించడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇందుకోసం "తెలంగాణ విజన్ డాక్యుమెంట్ – 2047"ను రూపొందించామని, దీనిని ఈ ఏడాది డిసెంబర్ 9న అధికారికంగా విడుదల చేస్తామని తెలిపారు. హైదరాబాద్ మెట్రో రైలును 70 కిలోమీటర్ల నుంచి 150 కిలోమీటర్లకు విస్తరిస్తామని, రోజువారీ ప్రయాణికుల సంఖ్యను 5 లక్షల నుంచి 15 లక్షలకు పెంచడమే లక్ష్యమని వివరించారు. సబర్మతీ నది తరహాలో మూసీ నది ప్రక్షాళన ప్రాజెక్టును చేపట్టి హైదరాబాద్ రూపురేఖలు మారుస్తామ్నారు.

యువతకు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు అందించేందుకు 'యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ'ని ఏర్పాటు చేస్తున్నామని, క్రీడల్లో యువతను ప్రోత్సహించేందుకు 'యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ'ని కూడా ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని దేశ, విదేశీ పెట్టుబడిదారులను ఆహ్వానించిన ఆయన, వారు రాష్ట్రానికి బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని కోరారు.తెలంగాణలో గతంలో ఒక డొనాల్డ్ ట్రంప్ ఉండేవారని, ఆయన పాలన నచ్చకే ప్రజలు మూకుమ్మడిగా ఓడించి ఫామ్‌హౌస్‌లో కూర్చోబెట్టారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ సీఎం కేసీఆర్‌ను ఉద్దేశించి ఆయన పరోక్షంగా ఈ విమర్శలు చేశారు. శుక్రవారం ఢిల్లీలో జరిగిన 'బిజినెస్ స్టాండర్డ్స్ యాన్యువల్ ఫోరం' సదస్సులో పాల్గొన్న రేవంత్ రెడ్డి, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాలను తీవ్రంగా తప్పుబట్టారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, "ట్రంప్ లాంటి వ్యక్తుల ఆటలు ఎక్కువ రోజులు కొనసాగవు. వాళ్లు రాత్రి కలలో అనుకున్నది పగలు అమలు చేస్తుంటారు. ట్రంప్ ఒకరోజు ప్రధాని మోదీ తన మిత్రుడు అంటారు, మరుసటి రోజే భారత్‌పై 50 శాతం ప్రతీకార సుంకాలు విధిస్తానని బెదిరిస్తారు" అని విమర్శించారు. భవిష్యత్తులో భారతీయులకు వీసాలు ఇవ్వకపోతే నష్టపోయేది అమెరికానే అని ఆయన అభిప్రాయపడ్డారు.తెలంగాణ అభివృద్ధికి తమ ప్రభుత్వం వద్ద స్పష్టమైన రూట్‌మ్యాప్ ఉందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ నగరాన్ని కాలుష్య రహితంగా మార్చే ప్రణాళికలో భాగంగా, త్వరలోనే 3,000 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకురానున్నట్లు ప్రకటించారు. ప్రస్తుతం నగరంలో నడుస్తున్న నాన్–ఈవీ బస్సులను పూర్తిగా గ్రామాలకు తరలిస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికే ఎలక్ట్రిక్ వాహనాల విక్రయాల్లో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో ఉందని గుర్తు చేశారు.అలాగే, హైదరాబాద్–బెంగళూరు మధ్య బుల్లెట్ రైలు ఏర్పాటు ప్రతిపాదన ఉందని, ఔటర్ రింగ్ రోడ్డుకు అనుబంధంగా రీజనల్ రింగ్ రోడ్డును నిర్మిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో డ్రగ్స్‌ను నిర్మూలించేందుకు ఏర్పాటు చేసిన 'ఈగల్ స్క్వాడ్' సమర్థవంతంగా పనిచేస్తోందని, ఇటీవల విడుదలైన పోలీస్ ర్యాంకింగ్‌లో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిచిందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును ముఖ్యమంత్రి హోదాలోనే కలిశానని, ఆ సమావేశంలో ఎలాంటి దాపరికం లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అయితే, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్... ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్‌ను ఎందుకు కలవాల్సి వచ్చిందో వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు.ఢిల్లీలో విలేకరులతో మాట్లాడుతూ, గతంలో చంద్రబాబును అరెస్టు చేసినప్పుడు హైదరాబాద్‌లో ప్రజలు రోడ్లపైకి వచ్చి నిరసన తెలిపారని, ఆ సమయంలో కేటీఆర్ వారిని అణచివేశారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ' తెలంగాణ దేశంలోనే కొత్త రాష్ట్రమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ నగరం శరవేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. అభివృద్ధి కోసం తెలంగాణ రైజింగ్ 2047 రూపొందించుకున్నామన్నారు. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో కోటమంది నివసిస్తున్నారని పేర్కొన్నారు. 'భారత్ ప్రపంచం సహకారం అనుసంధానం పోటీతత్వం' పేరుతో నిర్వహించిన పబ్లిక్ అఫైర్స్ ఫోరం ఆఫ్ ఇండియా వార్షిక సదస్సులో సిఎం ప్రసంగించారు. ప్రస్తుతం 70 కిలో మీటర్లు ఉన్న మెట్రో లైన్లను 150 కిలో మీటర్లకు విస్తరిస్తున్నామని, హైదరాబాద్ మెట్రోలో రోజు ఐదు లక్షల మంది ప్రయాణిస్తున్నారని, వచ్చే ఐదేళ్లలో దీన్ని 15 లక్షలకు పెంచాలనేదే తమ లక్ష్యమన్నారు. గుజరాత్‌లోని సబర్మతి తీరం తరహాలో మూసీ నది తీరాన్ని అభివృద్ధి చేస్తామని, ఇప్పటికే మూసీ రివర్‌ఫ్రంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేశామన్నారు.హైదరాబాద్‌కు ఎంతో చారిత్రక నేపథ్యం ఉందని, భాగ్యనగరాన్ని నెట్ జీరో సిటీగా మార్చడమే తమ లక్ష్యమని, కాలుష్య నివారణ కోసం పరిశ్రమలను హైదరాబాద్ బయటకు తరలిస్తున్నామని, హైదరాబాద్‌లో కాలుష్యాన్ని తగ్గించేందుకు ఇవి వాహనాలను ప్రోత్సహిస్తున్నామని, హైదరాబాద్‌లో తయారీ పరిశ్రమలను చైనా ప్లస్ వన్‌గా మార్చాలనేది తమ లక్ష్యమని రేవంత్ పేర్కొన్నారు. ప్రణాళికబద్ధమైన అభివృద్ధి కోసం ఫ్యూచర్ సిటీని నిర్మించబోతున్నామని, విమానాశ్రయం నుంచి ఫ్యూచర్ సిటీకి కనెక్టవికీ ఏర్పాటు చేస్తున్నామని రేవంత్ రెడ్డి వివరించారు. హైదరాబాద్ నుంచి బెంగళూరు బుల్లెట్ రైలు ఇవ్వాలని కోరుతున్నామని, ఆర్ఆర్ఆర్ వెలుపల రూరల్ తెలంగాణ ఉందని, రూరల్ తెలంగాణలో వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహిస్తున్నామన్నారు.

# ఇందిరా మహిళా శక్తితో పేదరికం నిర్మూలన:మంత్రి సీతక్క

కాత్యాయిని, స్త్రీనిధి ఎండి విద్యాసాగర్ రెడ్డి, వీ హబ్ సీఈవో సీతా పల్లచోళ తదితరులు పాల్గొన్నారు.సంప్రదాయ కళాకారులు ఘన స్వాగతం పలకగా, డప్పుల చప్పుళ్లతో మారుమోగిన ఇందిరా మహిళా శక్తి ప్రాంగణంలో తెలంగాణ చరిత్ర, పోరాటాలకు చెందిన కళారూపాలు, నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. మహిళా సంఘాలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను మంత్రి సీతక్క స్వయంగా సందర్శించి మహిళలతో మాట్లాడి ఉత్పత్తులను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హైటెక్ సిటీ వంటి విలువైన ప్రదేశాన్ని గ్రామీణ మహిళల చేతివృత్తులు, ఉత్పత్తుల ప్రదర్శన కోసం కేటాయించిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో మహిళలకు భాగస్వామ్యం కల్పించడం తమ సంకల్పమని చెప్పారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, ఆర్థికంగా నిలదొక్కుకునేలా ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు.ప్రతి మహిళను కోటీశ్వరురాలిని చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని, ఇప్పటివరకు బ్యాంకుల ద్వారా మహిళా సంఘాలకు రూ.27 వేల కోట్ల రుణాలను సమకూర్చినట్లు వెల్లడించారు. మహిళలు బ్యాంకుల నుంచి తాము తీసుకున్న రుణాలను 98 శాతం రీపేమెంట్ చేస్తున్నారని, అందువల్ల బ్యాంకులు మరింత ఉత్సాహంగా సహకరిస్తున్నాయని మంత్రి తెలిపారు. చిరు వ్యాపారాలతో ప్రారంభమైన మహిళా శక్తి ఇప్పుడు పెద్ద వ్యాపారాల్లో అడుగుపెడుతోందని అన్నారు. నారాయణపేటలో మహిళా సమాఖ్య విజయవంతంగా పెట్రోల్ బంకును నడుపుతోందని, ఆరు నెలల్లో రూ. 13.7 లక్షల ఆదాయం సంపాదించిందని పేర్కొన్నారు. సోలార్ పవర్ ప్రాజెక్టులు, పలు వ్యాపారాలను మహిళా సంఘాలకు అప్పగిస్తున్నామని, మహిళలు సంతోషంగా ఉంటే కుటుంబం, సమాజం సంతోషంగా ఉంటుందని అన్నారు.మహిళలకు అవకాశాలు కల్పిస్తే వారు ఆకాశాన్ని చీల్చి అంతరిక్షంలోకి వెళ్ళగలరని నిరూపించారని గుర్తుచేసిన మంత్రి, మహిళలు ఆర్థికంగా బలపడేలా ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందని హామీ ఇచ్చారు. బ్యాంకులు రుణాల ద్వారా వడ్డీ వ్యాపారుల దోపిడీని అడ్డుకున్నామని, మహిళా సంఘాలు క్రమశిక్షణ, నమ్మకానికి ప్రతీకలుగా నిలుస్తున్నాయని చెప్పారు. ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన లక్ష్యమని, హైటెక్ సిటీ ప్రాంగణంలో విజయవంతమైన ఈ ప్రయత్నం తరహాలోనే హైదరాబాద్‌లో మరికొన్ని ప్రదేశాలను కూడా మహిళా సంఘాల ఉత్పత్తుల ప్రదర్శనకు కేటాయిస్తామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకొని మహిళలు కోటీశ్వరులుగా ఎదగాలని పిలుపునిచ్చిన మంత్రి సీతక్క, ఈ సందర్భంగా మహిళా సంఘాలకు రుణాలను సులభంగా అందజేస్తున్న పలువురు బ్యాంకర్లను సన్మానించారు.

# ఫిరాయింపు ఎంఎల్ఎలకు మళ్లీ నోటీసులు

స్పీకర్ పేర్కొన్నట్టు తెలిసింది. కాగా తమ పార్టీకి చెందిన పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరినందున వారిపై పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద అనర్హత వేటు వేయాలని బిఆర్ఎస్ ఇదివరకే స్పీకర్‌కు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే.అయితే స్పీకర్ నిర్ణయం తీసుకోకుండా జాప్యం చేస్తున్నారని, కనీసం ఫిరాయింపు ఎమ్మెల్యేలకు నోటీసులు కూడా ఇవ్వలేదని బిఆర్ఎస్ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. దీంతో సుప్రీం కోర్టు ఈ నెలాఖరులోగా విచారణ ప్రారంభించాలని ఆదేశించింది. దీంతో కాంగ్రెస్‌లో చేరారని ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేల అనర్హత పిటీషన్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచారణ ప్రారంభించారు. తొలుత బిఆర్ఎస్ దాఖలు చేసిన పిటిషన్ల ఆధారంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ పది మంది ఎమ్మెల్యేలకు నోటీసులు పంపించగా, వారిలో ఎనిమిది మంది లిఖితపూర్వకంగా సమాధానాలు అందజేశారు.నోటీసులు అందుకున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఈ నెల 2వ తేదీలోగా స్పీకర్‌కు లిఖితపూర్వకంగా సమాధానాలు ఇవ్వాల్సి ఉండగా, వారిలో ఇద్దరు మినహా మిగతా వారంతా సమాధానాలు ఇచ్చారు. తాము కారు దిగలేదని, పార్టీ కండువా వేసుకున్నంత మాత్రాన పార్టీ ఫిరాయింపుగా పరిగణించ రాదని వారు స్పీకర్‌కు తెలిపారు. నోటీసులకు వారి నుంచి వచ్చిన సమాధానం ఆధారంగా స్పీకర్ ఇప్పుడు బిఆర్ఎస్‌కు నోటీసు పంపించారు. వారు పార్టీ మారినట్లు మీ వద్ద ఇంకా ఏదైనా ఆధారాలు ఉన్నాయా? అని నోటీసులో పేర్కొన్నారు.

# పత్తి రైతులందరికీ కనీస మద్దతు ధర లభించాలి: మంత్రి తుమ్మల

పరిస్థితి, ఎంఎస్‌పి(కనీస మద్దతు ధర) అమలు, రైతులకు చెల్లింపులు, జిన్నింగ్, ప్రాసెసింగ్ మిల్లుల ఏర్పాట్లు, రవాణా సమస్యలు, డిజిటలైజేషన్, రైతుల రిజిస్ట్రేషన్, స్థానిక కమిటీలు, ఫిర్యాదు పరిష్కారం వంటి అనేక అంశాలపై సమగ్రంగా చర్చించారు. ప్రతినిధులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పత్తి సేకరణలో రాష్ట్ర ప్రభుత్వ సహకారం అవసరమని, దేశవ్యాప్తంగా ఈ సంవత్సరం కొన్ని నూతన విధానాలు ప్రవేశపెట్టామని, దానికి తగ్గట్టుగా ప్రభుత్వ సహాయం అందించాలని మంత్రిని కోరారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని సహాయ సహకారాలు ఉంటాయని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలో పండే పత్తి ప్రత్యేక నాణ్యత కలిగిందని మంత్రి వివరించారు. ప్రస్తుతం మార్కెట్ ధరలు ఎంఎస్‌పి కంటే క్వింటాకు రూ.1099 తక్కువగా ఉన్నాయని, ఇది రైతులకు ఆందోళన కలిగిస్తున్నదని పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు సిసిఐ సమర్థవంతంగా కొనుగోళ్లు చేపట్టాలని మంత్రిఆదేశించారు. అక్టోబర్ నెల నుంచే పత్తి సేకరణకు ఏర్పాట్లు చేసుకోవాలని, రైతులు ఇబ్బందులు ఎదుర్కోకుండా రాష్ట్రవ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలను 110 నుండి 122కి పెంచినట్లు మంత్రి వెల్లడించారు. అదనంగా, రాజన్న సిరిసిల్ల జిల్లాలో కొత్తగా కొనరావుపేట ఏఎంసి కేంద్రాన్ని కూడా చేర్చాలని సూచించారు. రైతులు తమ పత్తిని సులభంగా విక్రయించుకునేందుకు జిన్నింగ్, ప్రాసెసింగ్ మిల్లులు, గోదాములు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.రైతులకు ఎంఎస్‌పి చెల్లింపులు పూర్తిగా ఆధార్ ఆధారిత ధృవీకరణ తర్వాతే నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని మంత్రి తెలిపారు. దీంతో రైతులకు పారదర్శకంగా, ఆలస్యం లేకుండా చెల్లింపులు జరుగుతాయని ఆయన పేర్కొన్నారు.సిసిఐ ప్రవేశ పెట్టిన కపాస్ కిసాన్ యాప్ ద్వారా రైతులు స్వయంగా స్లాట్ నమోదు చేసుకోవచ్చని మంత్రి చెప్పారు. ఈ యాప్ పై ఏఇవో లకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని, వారి ద్వారా రైతులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు. కౌలు రైతులు కూడా ఓటిపి ఆధారంగా నమోదు చేసుకునే వీలుంటుందని, అయితే వారి వివరాలు సంబంధిత పట్టాదారు ధృవీకరించిన తర్వాతే ఆమోదం పొందుతాయని మంత్రి స్పష్టం చేశారు. ఈ విధానం వల్ల అర్హత కలిగిన ప్రతి రైతు ఎంఎస్‌పి ప్రయోజనం పొందే అవకాశం ఉంటుందని మంత్రి వెల్లడించారు. రైతులు ఎల్1, ఎల్2 స్లాట్ల ద్వారా ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంటుందని, అలాకాకుండా నూతన పద్ధతిలో సెంటర్ కు 10,15 కి.మి పరిధిలో ఉండేలా సెంటర్ ను కేటాయించాలని మంత్రి సూచించారు.

రైతుల పత్తి కొనుగోళ్లు సక్రమంగా జరిగేందుకు ప్రతి కొనుగోలు కేంద్రంలో స్థానిక మానిటరింగ్ కమిటీలు ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ కమిటీలు తేమ శాతం, నాణ్యత, తూకం, ధరల విషయంలో రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా పర్యవేక్షిస్తాయని తెలిపారు. రైతుల ఫిర్యాదుల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నంబర్ 1800 599 5779, వాట్సాప్ హెల్ప్‌లైన్ నెంబర్ 88972 81111 కొనసాగుతాయని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రం, జిన్నింగ్, ప్రాసెసింగ్ మిల్లులలో సిసి కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, రోజువారి క్రయ విక్రయాలను పరిశీలించేందుకు డైరెక్టరేట్ లో కమాండ్ కంట్రోల్ రూం సెంటర్ ఏర్పాటు చేయాలని మంత్రి చెప్పారు.

రవాణా సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని, స్థానిక రవాణా సంఘాలు అధిక ధరలు వసూలు చేస్తున్నందున, గోదాముల నుండి మిల్లులకు పత్తి రవాణాలో ఆటంకాలు కలుగుతున్నాయని గుర్తించామని మంత్రి వెల్లడించారు. ఈ సమస్యలను తక్షణం పరిష్కరించేలా రవాణా శాఖ, జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. సిసిఐ కొనుగోలు విధానంలో కొన్ని మార్పులను మంత్రి సూచించారు. లింట్ శాతం పెంపు, కొరత శాతం లెక్కింపు, జిన్నింగ్ మిల్లులు పాల్గొనకపోవడం వంటి సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. సిసిఐ టెండర్ నిబంధనలు పారదర్శకంగా ఉండాలని మంత్రి పేర్కొన్నారు.రైతుల ఎంఎస్‌పి రక్షణకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి కమిటీలు ఏర్పాటు చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఈ కమిటీలు ధరల అమలును పర్యవేక్షించి, సిసిఐతో ప్రారంభానికి ముందే ఈ కమిటీల ఏర్పాటుకు ప్రణాళిక రూపొందించాలని మంత్రి సూచించారు. రైతులకు ఎంఎస్‌పి హామీగా అందించడం ప్రభుత్వ ప్రధాన లక్షమని, పత్తి రైతులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా పారదర్శకంగా, వేగంగా కొనుగోళ్లు జరిగేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు. సిసిఐ, మార్కెటింగ్ శాఖ, జిల్లా కలెక్టర్లు, రైతుల సంఘాలు సమన్వయంతో పనిచేస్తే ఈ సీజన్ విజయవంతమవుతుందని మంత్రి స్పష్టం చేశారు.

# మైనారిటీల సంక్షేమానికి రెండు పథకాలు

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీల కలలు సాకారం చేసే దిశగా అడుగులు వేస్తోందని, ఎవరూ వెనుకబడకుండా అందరికీ సమా న అవకాశాలు ఇవ్వడమే తమ సంకల్పమని ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగులు, వృద్ధులు, ట్రాన్స్‌జెండర్ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వెల్లడించారు. తెలంగాణ మైనారిటీల సంక్షేమం కో సం కాంగ్రెస్ ప్రభుత్వం మరో చారిత్రాత్మక అడుగు వేసిందని అన్నారు. సచివాలయంలో రెండు కొత్త పథకాలను శుక్రవారం లాంచనంగా ఆయన ప్రారంభిం చారు. ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన, రేవంతన్నా కా సహారా %–% మిస్కీన్ల కోసం ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు సంబంధించిన పోర్టల్‌ను ఏర్పాటు చేసిన ట్లు మంత్రి వెల్లడించారు. ఈ రెండు పథకాలను ము స్లిం మైనార్టీలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. వితంతువులు, విడాకులు పొందినవారు, అనాథలు, అవివాహిత మహిళలు చిన్న వ్యా



పారాలు మొదలుపెట్టి స్వయం ఉపాధి పొందేలా ఇం దిరమ్మ యోజన తోడ్పడుతుందని తెలిపారు. ఫకీర్, దుదేకుల వర్గాలకు మోపెడ్ వాహనాలు ఇవ్వడం వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తుందని అన్నారు.ఈ రెండు పథకాలకే ప్రభుత్వం రూ.30 కోట్లు కేటాయించడం మైనారిటీల పట్ల అంకితభావానికి నిదర్శనమని స్పష్టం చేశారు. తాను మంత్రిగా బాధ్యతలు స్వీకరించి రెండు నెలలు పూర్తయిన కొద్ది రోజుల్లోనే ఇలాంటి కొత్త పథకాలు ప్రారంభించడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. లబ్ధిదారులు ఈ సా యాన్ని కుటుంబాభివృద్ధికి వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబెదుల్లా కొత్వాల్, వక్ఫ్ బోర్డు చై ర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ, గ్రంథాలయాల చైర్మన్ డా. రియాజ్, కో–ఆపరేటివ్ యూనియన్ చైర్మ న్ మనలా మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిసిలను మోసం చేసిన కాంగ్రెస్: తీన్మార్ మల్లన్న

కాంగ్రెస్ కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయకుండా బిసిలను మోసం చేసిందని తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న విమర్శించారు. హన్మకొండలోని హరిత కాకతీయలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర బడ్జెట్ కేటాయింపులు, ఖర్చులో పక్కా మోసం కనిపిస్తున్నదని పేర్కొన్నారు. ప్రతియేటా రూ.20 వేల కోట్ల పేరు చెప్పి తొలి బడ్జెట్‌లో రూ.9,200 కోట్లు పెట్టి రూ.2,100 కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. తొలి రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు పది అంశాలతో డిక్లరేషన్ ప్రకటిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్‌ను జాతిపిత చేయాలని, కొండా లక్ష్మణ్ బాపూజీకి భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. బిసిలకు ప్రతియేటా లక్ష కోట్ల బడ్జెట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో భూమిలేని 18 లక్షల బిసి కుటుంబాల్లో ప్రతి కుటుంబానికి రెండు ఎకరాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. అగ్రవర్ణ పేదలకు ఇల్లు కట్టించి ఇస్తామని చెప్పారు. సచార్ నివేదిక ఆధారంగా మైనార్టీల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించనున్నట్లు పేర్కొన్నారు. విద్య, వైద్య రంగాల్లో జనాభా దామాషా ప్రకారం అందరికీ ఫలాలు అందిస్తామని అన్నారు. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు. స్థానికత గుర్తింపు కల్పిస్తామని తెలిపారు. కార్పొరేట్ స్థాయిలో ఉచిత విద్య, వైద్యం అందించడం తమ విధానమని పేర్కొన్నారు. దీనికోసం మేధావులు, నిపుణులతో కమిటీ వేసి చర్చిస్తామని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బిసి, ఎస్సి, ఎస్టి మైనార్టీలతో పాటు అగ్రవర్ణ పేదల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని చెప్పారు. కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ బిసిలకు అన్యాయం చేశాయని మండిపడ్డారు. ఈ సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్లు మాద%శీ% రజనీ కుమార్, సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్‌లో సాయుధ ముఠా కాల్పులు

మణిపూర్‌లో శుక్రవారం గుర్తుతెలియని సాయుధులు తెగబడ్డారు. బిష్ణుపూర్ జిల్లాలో సాయుధులు కాపుకాసి అస్సాం రైఫిల్స్ కాన్వాయ్‌పై జరిపిన కాల్పుల్లో ఇద్దరు జవాన్లు మృతి చెందారు.అయిదుగురు గాయపడ్డారు. ఇంఫాల్ నుంచి వాహనశ్రేణి వెళ్లుతుండగా నంబోయి సబాల్ లీకాయ్ వద్ద దాడి ఘటన జరిగింది. ఈ ప్రాంతం రాజధాని ఇంఫాల్ శివార్లలోనే ఉంది. అక్కడి నంబోల్ బేస్ నుంచి కాన్వాయ్ వెళ్లుతుండగా సాయంత్రం ఆరు గంటల ప్రాంతంలో సాయుధులు దాడికి దిగారు. ఇంఫాల్, చురాచంద్‌పూర్ మధ్యలోనే ఈ దాడి ఘటన ప్రాంతం ఉంది. ప్రధాని మోడీ గత వారమే మణిపూర్ పర్యటనకు ప్రత్యేకించి ఈ రెండు ప్రాంతాల సందర్శనకు వెళ్లారు. కాన్వాయ్‌ను ఈ ప్రాంతంలోనే మరీ ఎంచుకుని దాడి జరిపినట్లు వెల్లడైంది.గాయపడ్డ అస్సాం రైఫిల్ జవాన్లను వెంటనే ఇంఫాల్‌లోని రిమ్స్‌కు చికిత్సకు తరలించారు. మణిపూర్ రక్షిత ప్రాంతంలో ఉగ్రవాదులు దాడికి దిగారని , వారిని ఎదుర్కొనేందుకు జవాన్లు ఎదురుకాల్పులు సాగించారని ఈ క్రమంలో జవాన్లు మృతి చెందారని రైఫిల్స్ అధికారి ఒకరు తెలిపారు. దాడికి ఇప్పటివరకూ ఏ సంస్థ బాధ్యత వహించలేదు. ఈ ఘటనను మణిపూర్ గవర్నర్ అజయ్‌కుమార్ భల్లా ఖండించారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. మణిపూర్ మాజీ ముఖ్యమంత్రి ఎన్ బిరెన్ సింగ్ ఈ దాడిని గర్హించారు. ఈ దశలో రాష్ట్రానికి ఇది క్రూరమైన పంజా అన్నారు. మన వీరోచిత జవాన్లు మృతి చెందడం కలిచివేసిందన్నారు. దుండగులకు కఠిన శిక్ష తప్పదన్నారు.

## తెలంగాణ నోట్లో ఆల్‌మట్టి

లేదన్న కేటీఆర్, కృష్ణా జలాల్లోని తెలంగాణ హక్కును బొందపెట్టి ఉమ్మడి మహబూబ్ నగర్, నల్గొండ, రంగారెడ్డిలను ఎడారులుగా మార్చేందుకు కర్నాటక కాంగ్రెస్ కుట్ర పన్నిందని ఆరోపించారు. అక్కడా కాంగ్రెస్సే, ఇక్కడా కాంగ్రెస్సే అయినా మాట్లాడే దమ్ము, తెలంగాణ రైతుల పొట్టగొడుతుంటే ఆపే ధైర్యం లేదా? అని రేవంత్ ను నిలదీశారు. ఈ కుట్రపై ముఖ్యమంత్రి రేవంత్ తో పాటు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జాతీయ పార్టీకి జాతీయ విధానం ఉండాలని, కర్ణాటక రాష్ట్ర ప్రయోజనాల కోసం తెలంగాణ రాష్ట్రాన్ని, ఇక్కడి రైతులను బలిస్తారా? అని ప్రశ్నించారు.రైతులతో కలిసి మహోద్యమాన్ని నిర్మిస్తాం : కర్నాటక కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రను వెంటనే అడ్డుకోకపోతే రైతులతో కలిసి మహోద్యమాన్ని నిర్మిస్తామని హెచ్చరించారు. ఆల్మట్టి ఎత్తు పెంచితే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ఎందుకు పనికిరాకుండా పోతుందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో 90 శాతం పనులు పూర్తైన పాలమూరు రంగారెడ్డి పథకం నిర్వీర్యం అవుతుంటే పాలమూరు బిడ్డగా చెప్పుకునే రేవంత్ చూస్తూ ఊరుకోవడం దారుణమన్నారు. ఇంతేకాదు కర్నాటక నుంచి కృష్ణా నీళ్లు రాకపోతే జూరాలే నిండదన్న కేటీఆర్, రేవంత్ మొదలుపెట్టిన నారాయణపేట–కొడంగల్ ఎత్తిపోతల పథకం కూడా పడావు పడుతుందన్నారు. ఆల్మట్టి ఎత్తు పెంపు ఖర్చుతో కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ చేసిన అవినీతి ఆరోపణలను కేటీఆర్ తిప్పికొట్టారు. కేవలం ఐదు అడుగుల ఎత్తు పెంచేందుకు అవసరమైన భూసేకరణ కోసమే 70 వేల కోట్లు ఖర్చు చేయడంతో పాటు లక్షా 30 వేల ఎకరాలను భూమిని సేకరిస్తున్నామని కర్ణాటక ప్రభుత్వం చెపుతుందన్నారు. మరి 5 అడుగుల భూసేకరణకే అంత ఖర్చయితే, 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్ స్టేషన్లు, 21 పంపింగ్ స్టేషన్లు, 203 కిలోమీటర్ల టన్నెల్స్, 1700 కిలోమీటర్ల కాలువలు.. 40 లక్షల ఎకరాలకు నీళ్లిచ్చే కాళేశ్వరం ప్రాజెక్టుకు 93 వేల కోట్ల ఖర్చు చేయడంలో తప్పేం ఉందన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ జీవధార : సమైక్య రాష్ట్రంలో ఆరు దశాబ్దాల పాటు జరిగిన అన్యాయాన్ని సరిచేసిన కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ జీవధార అని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ కు కల్పతరువు, కామధేనువు లాంటి కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి జరిగిందని కాంగ్రెస్ నేతలు చేసింది చిల్లర,డొల్ల, దుర్మార్గ ప్రచారమే అన్న సత్యాన్ని తెలంగాణ ప్రజలు ఇప్పటికైనా తెలుసుకోవాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. ఆల్మట్టి ఎత్తు పెంపు అంశం సుప్రీంకోర్టులో పెండింగ్ లో ఉందని కేటీఆర్ గుర్తుచేశారు. 2013లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కృష్ణా వాటర్ డిస్ప్యూట్స్ ట్రిబ్యునల్– 2 ఇచ్చిన అనుమతిపై సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ వేసిందన్నారు. . ఎత్తు పెంపుతో మన రైతాంగ హక్కులు దెబ్బతింటాయని వాదించి స్టే తెచ్చిందని తెలిపారు. 2014లో తెలంగాణ ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా ఈ పోరాటాన్ని కొనసాగించి సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ వేసి ఆ స్టే కొనసాగేలా చేశారని గుర్తుచేశారు. సుప్రీంకోర్టులో పెండింగ్ లో ఉండగానే కర్ణాటక సర్కారు ఇంత దుర్మార్గమైన నిర్ణయం తీసుకుంటే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ప్రశ్నించడం లేదని కేటీఆర్ నిలదీశారు.మొద్దు నిద్ర వీడని రేవంత్ : కర్ణాటక ప్రభుత్వ నిర్ణయంపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ వెంటనే స్పందించి సుప్రీంకోర్టుకు వెళ్తామని ప్రకటించారని, కానీ రేవంత్ మాత్రం ఇంకా మొద్దు నిద్ర వీడలేదని కేటీఆర్ విమర్శించారు. మహారాష్ట్ర మద్దతు కూడగట్టుకుని సుప్రీంలో పోరాడాల్సిన బాధ్యత తెలంగాణ ముఖ్యమంత్రిపై ఉందన్న కేటీఆర్, గతంలో కాళేశ్వరం ప్రాజెక్టు కోసం కేసీఆర్ పక్క రాష్ట్రాల సిఎంలతో స్వయంగా మాట్లాడి, అభ్యంతరాలను తొలగించి ప్రాజెక్టును పూర్తిచేశారని చెప్పారు. అయితే తెలంగాణ ప్రయోజనాలను కాపాడాలన్న చిత్తశుద్ధి రేవంత్ కు లేకపోవడం ఇక్కడి ప్రజల దురదృష్టం అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును బలిపెట్టి గోదావరి జలాలను ఏపీకి ధారాధత్తం చేస్తున్న ఇప్పుడు కృష్ణా జలాలను కర్ణాటకకు దోచిపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. రాష్ట్రంలోని రెండు జీవనదులపై తెలంగాణ రైతుల హక్కులను కాలరాస్తున్న ఈ దుర్మార్గ జలదోపిడీకి వ్యతిరేకంగా న్యాయపోరాటం చేయడంతో పాటు రైతులతో కలిసి బీఆర్ఎస్ మహోద్యమాన్ని నిర్మిస్తుందని స్పష్టం చేశారు.

## ఐఫోన్ కోసం బారులు..బారులు

ముంబై: యాపిల్‌కు చెందిన ఐఫోన్లకు క్రేజ్ అంతా ఇంతా కాదు. యాపిల్ తన కొత్త ఐఫోన్ 17 సిరీస్ స్మార్ట్‌ఫోన్‌లను శుక్రవారం అధికారికంగా విక్రయించడం ప్రారంభించింది. ఈ ఫోన్ల కోసం ముంబై, న్యూఢిల్లీ, బెంగళూరు, పుణె నగరాల్లో యాపిల్ స్టోర్ల వద్ద జనం బారులు తీరారు. ఉదయం ఐఫోన్లు కొనుగోలు చేయడానికి లైన్లో నిలబడిన సమయంలో కొంతమంది మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. దీంతో భద్రతా సిబ్బంది జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. దేశంలోని నాలుగు అధికారిక యాపిల్ స్టోర్ల వద్ద కూడా అర్ధరాత్రి నుంచే భారీగా జనసందోహం కనిపించింది. ఐఫోన్ కొనుగోలు కోసం ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్ (బికెసి) స్టోర్ వెలుపల భారీ సంఖ్యలో ప్రజలు అర్ధరాత్రి నుంచే క్యూలలో నిలబడ్డారు. యాపిల్ ఈ నెల 9న జరిగిన తన వార్షిక కార్యక్రమం 'ఓన్ డ్రాపింగ్'లో ఐఫోన్ 17 సిరీస్‌ను ఆవిష్కరించింది. ఈ సిరీస్‌లో ఐఫోన్ 17, ఐఫోన్ ఎయిర్, ఐఫోన్ 17 ప్రో, ఐఫోన్ 17 ప్రో మాక్స్ మోడళ్లు ఉన్నాయి. ఈ కొత్త మోడళ్లను యాపిల్ అధికారిక వెబ్‌సైట్, స్టోర్లతో పాటు ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ వంటి ఇ–కామర్స్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా కూడా ఆర్డర్ చేసుకోవచ్చు.

యాపిల్ కంపెనీ ఐఫోన్ 17 ప్రో, ప్రో మాక్స్ మోడళ్లతో పాటు రెగ్యులర్ ఐఫోన్ 17, ఆల్ న్యూ ఐఫోన్ ఎయిర్‌ను ప్రవేశపెట్టింది. వీటి ధరలు రూ.82,900 నుంచి రూ.2.3 లక్షల మధ్య ఉన్నాయి. ఐఫోన్ 17 సిరీస్ ప్రారంభ ధర రూ.82,900గా నిర్ణయించారు. దీనిలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్న ఐఫోన్ ఎయిర్ ఇప్పటివరకు యాపిల్ రూపొందించిన అత్యంత సన్నని మోడల్‌గా గుర్తింపు పొందింది. దీని ప్రారంభ ధర రూ.1.20 లక్షలుగా ఉంది. ఇక కొత్త గాడ్జెట్లలో రియల్–టైమ్ ట్రాన్స్‌లేషన్ ఫీచర్‌తో ఎయిర్‌పాడ్స్ 3 ప్రోను కూడా కంపెనీ ప్రవేశపెట్టింది. ఇవి ప్రపంచంలో తొలిసారిగా హృదయ స్పందన రేటును చూపించే వైర్‌లెస్ ఇయర్‌బడ్‌లు ఉన్నాయి. అత్యుత్తమ ఇన్–ఇయర్ యాక్టివ్ నాయిస్ క్యాన్సిలేషన్ టెక్నాలజీని కలిగి ఉన్న వీటి ధర రూ.25,900గా ప్రకటించారు. యాపిల్ వాచ్ లైనప్‌లో మూడు మోడళ్లను ఆవిష్కరించారు. వాచ్ ఎస్‌ఇ 3 ప్రారంభ ధర రూ.25,900 కాగా, వాచ్ సిరీస్ 11 ధర రూ.46,900గా ఉంది. అగ్రశ్రేణి మోడల్ వాచ్ అల్ట్రా 3 ధర రూ.89,900గా ప్రకటించారు. అల్ట్రా 3లో ఆఫ్–గ్రేడ్ కమ్యూనికేషన్ కోసం ఉపగ్రహ కనెక్టివిటీ ఉంది. సిరీస్ 11లో 24 గంటల బ్యాటరీ బ్యాకప్, ఎస్‌ఇ3లో ఎల్లప్పుడూ ఆన్‌లో ఉండే డిస్‌ప్లే ప్రత్యేకతగా నిలిచాయి. ఈ కొత్త లాంచ్‌లతో యాపిల్ అభిమానుల్లో విశేష ఉత్సాహం నెలకొంది.

# తెలంగాణలో త్వరలోనే టూరిజం కాన్‌క్లేవ్

# పర్యాటకంలో పెట్టుబడులే లక్ష్యం

### . ట్రావెల్ టూరిజం ఫెయిర్ లో మంత్రి జూపల్లి కృష్ణారావు

తొలి సమయం, వనపర్తి, సెప్టెంబర్ 19 ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేశామని, పర్యాటకంలో పెట్టుబడులే లక్ష్యంగా త్వరలోనే తెలంగాణలో అత్యున్నత స్థాయి టూరిజం కాన్‌క్లేవ్ ను నిర్వహించనున్నట్లు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ (%ఎ×జజ%) లో జరిగిన ట్రావెల్ %ఁ% టూరిజం ఫెయిర్ (%ఋఖీ%) 2025 ప్రారంభోత్సవంలో మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇటీవల నూతన పర్యాటక విధానాన్ని ప్రభుత్వం తీసుకువచ్చింది. పర్యాటకం కేవలం వినోదం కాకుండా ఉపాధి, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి దోహదం చేస్తుంది. తెలంగాణ ప్రభుత్వం కొత్త టూరిజం పాలసీ ద్వారా పెట్టుబడులకు అనుకూల వాతావరణాన్ని కల్పిస్తున్నది. వివిధ వినూత్న ఆలోచనలు, ప్రాజెక్టులతో ముందుకు రావాలనుకునే యువ పారిశ్రామికవేత్తలకు ఇది విస్తృతమైన అవకాశాలను కల్పిస్తుంది. టూరిజం రంగంలో పెట్టుబడులు పెట్టండి. వారికి పూర్తిగా మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఈ భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడానికి,



తెలంగాణలోనే త్వరలో ఒక ఉన్నత స్థాయి టూరిజం కాంక్లేవ్‌ను నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమం చర్చలకు, పెట్టుబడి ప్రణాళికలకు, వ్యూహాత్మక భాగస్వామ్యాలకు ఒక ప్రత్యేక వేదికగా నిలుస్తుందని వెల్లడించారు. ప్రపంచస్థాయి పర్యాటకాన్ని అభివృద్ధి చేయడానికి అవసరమైన అన్ని వనరులు తెలంగాణలో ఉన్నాయని, అయితే తెలంగాణ పర్యాటకానికి అనుకున్న స్థాయిలోప్రచారం లభించడకపోవడమే అసలైన లోటన్నారు. మీరు మా రాష్ట్రాన్ని అన్వేషించేటప్పుడు, మా పర్యాటక అవకాశాలను ప్యాకేజ్ చేయటంలో భాగస్వాములు కావాలని, తెలంగాణకు బ్రాండ్ అంబాసడర్లుగా నిలవాలని టూరిజం, ట్రావెల్స్, హస్పిటాలిటీ ఎగ్జిబిటర్లు, ప్రతినిధులకు మంత్రి పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా సెప్టెంబర్ 21 నుంచి 30 వరకు బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుగుతాయని, బతుకమ్మ వేడుకలను చారిత్రక వేయి స్తంబాల గుడి వద్ద ప్రారంభిస్తున్నామని, ఈ పూల పండుగను ప్రతి ఒక్కరూ ప్రత్యక్షంగా ఆస్వాదించి, దాని వైభవాన్ని ప్రపంచానికి పరిచయం చేయాలి కోరారు.

# వాలీబాల్ కు పుట్టినిల్లు ఇనుగుర్తి.

తొలి సమయం:ఇనుగుర్తి, సెప్టెంబర్ 19: మండల స్థాయి క్రీడోత్సవాలను ఎంఈఓ జే. రూపారాణి ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్ జి ఎఫ్ ఐ జిల్లా సెక్రటరీ జి సత్యనారాయణ గారు మరియు వద్ది రాజు దేవేందర్ గారు వద్దిరాజు వెంకన్న గారు, ప్రిన్సిపల్ జయశ్రీ గారు, హెచ్ఎం వీరన్న గారు సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ సిహెచ్ ఐలయ్య గారు రజనీకాంత్ గారు పాల్గొన్నారు

ఎస్ జి ఎఫ్ ఐ సెక్రటరీ సత్యనారాయణ గారు మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఒత్తిడి తగ్గి పిల్లలలో చురుకుదనం పెరుగుతుంది అని చెప్పారు.ఎం ఈ ఓ జే.రూపారాణి మాట్లాడుతూ ఇనుగుర్తి వాలీబాల్ క్రీడకు పుట్టినిల్లు అని కొనియాడుతూ సీనియర్ క్రీడాకారులు కన్న వెంకట్ నారాయణ గారు ఇండియాకి కెప్టెన్ గా చేశారు అని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో ఇతర స్కూల్లో నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పిడి ప్రవీణ్, మధు మహేశ్వరి, కవిత తదితర పీడీలు, ఇనుగుర్తి సీనియర్ క్రీడాకారులు నాగరాజ్,వీరాజ్,వినయ్,అమీర్ గణేష్, సందీప్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన స్కూల్ ఉపాధ్యాయులకి



మరియు ఇతర స్కూల్స్ నుంచి విచ్చేసిన ఉపాధ్యాయులకు మరియు ఈ కార్యక్రమానికి మధ్యాహ్నం భోజనం అంద చేసిన వద్దిరాజు దేవేంద్ర గారికి వద్దిరాజు వెంకన్న గారికి గ్రామ సీనియర్ క్రీడాకారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

# ఇల్లందు డిఎస్పీ కార్యాలయాన్ని సందర్శించిన

# జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

తొలి సమయం, ఇల్లందుసెప్టెంబర్, 19. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ . ఇల్లందు డిఎస్పీ కార్యాలయాన్ని సందర్శించినారు. సబ్ డివిజన్ పరిధిలో గల అన్ని పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పీ చంద్రభాను,ఇల్లందు సీఐ సురేష్,టేకులపల్లి సీఐ సత్యనారాయణ, మరియు సబ్ డివిజన్లోని ఇతర పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.సబ్ డివిజన్లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఎటువంటి నేరాలు జరగకుండా ప్రతి ప్రదేశంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నిత్యం అవగాహన కల్పించాలని తెలిపారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక



నిఘా ఏర్పాటు చేసుకుని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.భాధితులకు అండగా ఉంటూ పోలీస్ శాఖపై మరింత నమ్మకాన్ని పెంచేలా ప్రతి ఒక్కరూ భాద్యతగా



విధులు నిర్వర్తించాలని సూచించారు.అనంతరం డిఎస్పి కార్యాలయ పరిసరాలను పరిశీలించి,కార్యాలయ ఆవరణలో మొక్కలను నాటారు.

# ఘనంగా సాహితీ ప్రెషర్స్ డే వేడుకలు

తొలి సమయం, ఇల్లందుసెప్టెంబర్, 19. పట్టణంలోని సాహితి జూనియర్ కళాశాలలో జరిగిన ఫ్రెషర్స్ డే వేడుకలు అంబరాన్ని అంటాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సింగరేణి స్కూల్ ఉపాధ్యాయులు బొద్దుల శ్రీనివాసరావు , మరియు సినియర్ రచయిత, సామాజిక వేత్త చాగంటి కృష్ణమూర్తి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బి. శ్రీనివాసరావు కష్టపడితే ఏదైన సాధించవచ్చని, క్రమశిక్షణలో కష్టపడి చదివి విద్యార్థులు ఉన్నత స్థాయి కి చేరుకోవాలని సూచించారు. అతిథిగా విచ్చేసిన చాంగటి కృష్ణమూర్తి విద్యార్థులకు సెలఫోనును తయారుచేసింది, జ్ఞానాన్ని పెంచడానికి కాని, నేటియువత దాని అవసరాన్ని దుర్వినియోగం చేసుకుంటున్నారని, అలా కాకుండా మంచి మార్గంలో విద్యార్థులు నడవాలని తెల్పారు, సాహితి కళాశాల డైరెక్టర్ ఎం.సి.నాగిరెడ్డి విద్యార్థులకు చదువుకు పేద, ధనిక అనే తేడా ఉండదు అని




ఎవరు కష్టపడి చదివితే వారి సొంతం అవుతుందని తెల్పారు. అలాగే మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు మెరిట్ అవార్డుతో పాటు నగదు పురస్కారం కూడా అందజేసారు, మరియు ఎం . సి నాగిరెడ్డి దంపతులు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ




అవార్డు గ్రహీత బొద్దుల శ్రీనివాస రావు ని మరియు చాగంటి కృష్ణమూర్తి ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గుజ్జర్లపడి రాంబాబు, అధ్యాపక, అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా బిజెపి చేపట్టి న సేవా పక్షంలో

# భాగంగా ఇల్లందు కేంద్రంలో రక్తదాన శిబిరం

తొలి సమయం, ఇల్లందు.ఎప్టెంబర్, 19.ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా దేశవ్యాప్తంగా బీజేపీ చేపట్టిన "సేవా పక్షం" లో భాగంగా ఈ రోజు ఇల్లందు కేంద్రంలోని పెన్షనర్స్ భవన్ లో ఇల్లందు మండల అధ్యక్షులు భట్టు రమేష్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయిలో జరిగిన "రక్తదాన శిబిరం" ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీజేపీ అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరంలో భారీ సంఖ్యలో నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొని 75 యూనిట్స్ ల పైగా రక్తదానం అందించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శ్రీ బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ పక్షం రోజులు జరిగే సేవాకార్యక్రమాల్లో భాగంగా స్వచ్ఛ్ భారత్, రక్తదాన



శిబిరాలు, మారథాన్, దివ్యాంగులకు, మాజీ సైనికులకు, ప్రభుత్వ పురస్కార గ్రహీతలను సన్మానించే కార్యక్రమాలు నిర్వహిస్తూ జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు సుచిత్ర పాసి,జిల్లా అధికార ప్రతినిధి దోమల మహేశ్వర్,మహిళా మోర్చా నాయకురాలు సునిత, రాష్ట్ర గిరిజన మోర్చా నాయకులు శ్రీను, నియోజకవర్గ ఇంచార్జి గోపిక్రిష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శి రివెళ్ల నాగరాజు, బయ్యారం మండల అధ్యక్షులు శ్రీనివాస్, గార్ల మండల అధ్యక్షులు శివ కృష్ణ, యువ మోర్చా నాయకులు నర్సింహారెడ్డి రెడ్డి, రాహుల్, సందీప్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం నోవా కేర్ బ్లడ్ సెంటర్,ఖమ్మం వారిచే డా:రాజ్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగింది.

## గిరిజన%లంబాడ-ఆదివాసి ఐక్యతే తెలంగాణ బలం

## డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్



తొలి సమయం సెప్టెంబర్ 19:డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ గిరిజన%-%లంబాడ సమాజాల మధ్య విభేదాలు రేపేందుకు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు తప్పుడు ప్రచారాలు చేస్తూ ప్రజల్లో చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తున్నాయి. రాజకీయ లాభాల కోసం సమాజాలను విభజించే ఈ కుట్రలను ప్రజలు తిరస్కరించాలని ఆయన పిలుపునిచ్చారు.
ఆయన అన్నారు: "గిరిజనులు, లంబాడలు, ఆదివాసులు అనాదిగా సోదరభావంతో, పరస్పర గౌరవంతో కలసికట్టుగా జీవిస్తున్నారు. ఈ ఐక్యతే తెలంగాణకు నిజమైన బలం. కొంతమంది నేతలు కుర్చీ కోసం, వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఈ ఐక్యతను చెడగొట్టాలని చూస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి తప్పుడు ప్రచారాలకు లోనుకావద్దు అని
రాష్ట్ర ప్రభుత్వం గిరిజన, లంబాడ, ఆదివాసి సమాజాల అభివృద్ధి కోసం విద్య, వైద్యం, ఉపాధి, రోడ్లు, తాగునీరు, వ్యవసాయం వంటి రంగాల్లో కోట్ల రూపాయల నిధులు కేటాయించి పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని ఆయన వివరించారు. ప్రత్యేకంగా గిరిజన ప్రాంతాల్లో పాఠశాలలు, ఆసుపత్రులు, ఉద్యోగావకాశాలు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతోందని చెప్పారు.

### విద్యుత్ శాఖ వారి ఆధ్వర్యంలో పొలం బాట కార్యక్రమం.




తొలి సమయం నర్సింహులపేట సెప్టెంబర్ 19 :ఈరోజు నరసింహుల పేట మండల కేంద్రంలో విద్యుత్ శాఖ వారి ఆధ్వర్యంలో పొలంబాట కార్యక్రమం జయపురం గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా నరసింహుల పేట ఏ ఈ పండు గారు మాట్లాడుతూ రైతులకు విద్యుత్ ప్రమాదాల గురించి మరియు భద్రతల గురించి వివరిస్తూ మీ యొక్క పంట పొలాల వద్ద ప్రమాదకరంగా ఉన్న లైన్లు మరియు కరెంటు ప్రవహించే ఎటువంటి వైరు (లైన్) తెగిపడిన అలాగే ట్రాన్స్ఫార్మర్ల వద్ద ఫీజులు పోయిన మీ విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించగలరు మీరు నేరుగా వేసినచో ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది కనుక ఎటువంటి అంతరాయం కలిగిన మీరు మరమ్మత్తులు చేయకుండా మీ దగ్గరలోని విద్యుత్ సిబ్బందికి , సమాచారం అందించగలరని విద్యుత్ శాఖ వారు రైతులకు విద్యుత్ ప్రమాదాల నివారణ కొరకు సహకరించగలరని రైతులను కోరారు ఇట్టి కార్యక్రమంలో %రాజు% పాండు, లైన్మెన్ చలమయ్య మరియు సిబ్బంది పాల్గొన్నారు.

### బతుకమ్మ ఘాటును ఏర్పాటు చేయాలని కలెక్టర్ కు వినతి



తొలి సమయం మహబూబాబాద్ సెప్టెంబర్ 19 మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో బెతోల్ గ్రామంలో, సుమారు వెయ్యి మంది మహిళలు తెలంగాణ రాష్ట్రంలో అతి గొప్పగా నిర్వహించే పండుగ బతుకమ్మ,బతుకమ్మ ఉత్సవాలను ప్రతి ఏట ఘనంగా నిర్వహించుకుంటున్నారు, కానీ బతుకమ్మ ఘాటు లేక జాతీయ రహదారి 365 పక్కన పండుగ ఉత్సవాలు నిర్వహించుకోవాల్సి వస్తుంది. ఈ రోడ్డుమీద బతుకమ్మ ఆడటం వలన రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి కావున ,అదేవిధంగా పొలంలోని విషపురుగులతో పాటు పిల్లలు భయభ్రాంతులకు గురవుతున్నారు బతుకమ్మ చెరువు వద్ద కనీస సౌకర్యాలు లేక బతుకమ్మలను పొలాలలో గట్లలో వదిలేసి రావాల్సి వచ్చేస్తుందని గ్రామస్తులు వాపోతున్నారు, ఈ జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న మైసమ్మకుంట చెరువు వద్ద బతుకమ్మ ఘాటు కోసం ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవాలని గురువారం గ్రామ ప్రజలు కలెక్టర్కు వినతి పత్రం అందజేసినారు ఇట్టి కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ షేకు ఖాదర్ బాబా, జావీద్ ఇమ్రాన్ మహమ్మద్ జానీ హైమద్, షరీఫ్ , నజీర్ లు తదితరులు పాల్గొన్నారు

### ఏకలవ్య మోడల్ స్కూల్ లో కౌన్సిలర్ గా ( ఎం ఎస్ డబ్ల్యు) మాస్టర్ సోషల్ వర్క్ చేసిన అభ్యర్థులకు అర్హత కల్పించి నోటిఫికేషన్ తేదీని పొడగించాలని జిల్లా కలెక్టర్, డిపిఆర్ఓ కు వినతి



తొలి సమయం మహబూబాబాద్ సెప్టెంబర్ 19: కాకతీయ యూనివర్సిటీ రీసెర్చ్ స్కాలర్స్ డిపార్ట్మెంట్ ఆఫ్ సోషల్ వర్క్.తేది:30-05-2025 నాడు సుప్రీమ్ కోర్ట్ ఇచ్చిన తీర్పు ప్రతి పాఠశాల,కళాశాల,అన్ని రకాల గురుకులాలు సాంఘిక సంక్షేమ, ట్రైబల్ వెల్ఫేర్,బీసీ వెల్ఫేర్,మైనారిటీ,ట్రైబల్ వెల్ఫేర్,కేజీ బీఎస్,టీ ఎస్ ఎంఎస్,ట్రైస్ గురుకులాల్లో ప్రతి 100మంది విద్యార్థుకు ఒక కౌన్సిలర్ లేదా సోషల్ వర్కర్ ని నియమించాలని సుప్రీంకోర్టు ఉత్తర్వులు జూలై 2025 లో ఎస్ ఎల్ పి కంట్రోల్ నెంబర్ 6378/2024 (2).ఎన్ సి పి సి ఆర్ ఉత్తరం పి ఎల్-ఈబి ఎన్-80384/ఎల్ సి పి ఆర్/2025-26/ఈ డి యుభాగం-బి, వరుస:2 లో స్పష్టంగా వివరించారని అట్టి కాపీ ప్రతిని మహబూబాబాద్ జిల్లాలో వున్నా సోషల్ వర్క్ చేసిన అభ్యర్థులు పి.ఎం.ఆర్.ఎస్ పాఠశాల లో ఇచ్చిన నోటిఫికేషన్ ను తిరిగి నోటిఫికేషన్ ఇచ్చి అర్హత గల ఎమ్మెస్ డబ్ల్యు అభ్యర్థులకు కూడ అవకాశం కల్పించాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్లకు వినతి పత్రం ఆందజేశారు.ఈ కార్యక్రమం లో కాకతీయ యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ సోషల్ వర్కర్స్ రీసెర్చ్ స్కాలర్ సూర్య కిరణ్,మహిళా సోషల్ వర్కర్ జలగం కవిత,సోషల్ వర్కర్ పోతు గంటి నవీన్, హిమబిందు,మౌనిక తదితరులు పాల్గొన్నారు.

దిన పత్రిక
తొలి సమయం
శనివారం 20 సెప్టెంబర్ 2025

**దళిత విద్యార్థి నాయకులపై అక్రమ కేసులు పెట్టిన తొర్రూరు డి.ఎస్. పి కృష్ణ కిషోర్ పై చర్యలు తీసుకోవాలి**

**తెలంగాణ, ఎస్సీ ఎస్టీ కమిషన్కు ఫిర్యాదు**



తొలి సమయం దంతాలపల్లి సెప్టెంబర్ 19 :మహబూబాబాద్ జిల్లా లో సుమారు 15 సంవత్సరాలుగా దళిత విద్యార్థి సంఘాల నాయకులైన పంతం విజయేందర్, వెలిశాల శ్యామ్ లు పనిచేస్తుండగా కావాలని లపై అక్రమంగా కేసులు పెట్టి, పోలీస్ స్టేషన్లో మాదిగ మాల కులం పేరుతో కొడుకుల్లారా మీకెందుకురా ఉద్యమాలు అని బూటు కాలుతో తన్ని ఘోరంగా తిడుతూ కొట్టుతూ, మా జాతిని అవమానించిన తొర్రూర్ డిఎస్పి కృష్ణ కిషోర్ పై చర్య తీసుకోవాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు చేసిన బాధితులు కోరారు , ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని చట్టరీత్య చర్యలు తీసుకోవాలని కోరారు. దళిత జాతిని దళితులను అవమానించిన డీఎస్పీ కృష్ణ కిషోర్ దళిత సంఘాలు స్పందించాలని కోరారు. డిఎస్పి చర్యలు తీసుకుని ఎడల ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.ఓయూ నాయకులు గోరేటి రమేష్,రాము,వేల్పుగొండ సురేష్, సంపత్ తదితరులు పాల్గొన్నారు

**ఆచార్య ఎస్వీ రామారావు సేవలు చిరస్మరణీయం...**

**మృతిడి కుటుంబ సభ్యులను పరామర్శించిన... మాజీ మంత్రివర్యులు.**



తొలి సమయం, వనపర్తి, సెప్టెంబర్ 19 ఆచార్య ఎస్.వి.రామారావు చేసిన తెలుగు సాహిత్య సేవలు చిరస్మరణీయం అంటూ హైద్రాబాద్ ఎల్బీనగర్ చిత్ర లేఅవుట్ లోని బాలాజీ రెసిడెన్సీ కి వెళ్లి ఆయన భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళి అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి. వనపర్తి జిల్లా శ్రీరంగాపురం మండలానికి చెందిన ఎస్.వి.రామారావు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఆచార్యునిగా, తెలుగు శాఖాధిపతిగా, డీన్ గా ఎన్నో సేవలందించారని మాజీ మంత్రి గుర్తు చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు మాట్లాడుతూ... ఆచార్యునిగా, పరిశోధకుడిగా, తెలుగు సాహిత్యానికి ఎనలేని సేవలందించిన ఆచార్య ఎస్వీ రామా రావు గారి మృతి ఎంతో బాధకరం అని ఆయన కొనియాడారు. ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దారు. వీరి పరిశోధన గ్రంథం సాహిత్య లోకంలో పేరెన్నిక గన్నది. తెలుగు సాహిత్య చరిత్రను రాసి మన ప్రాంతానికి ఎంతో పేరు ప్రతిష్టలు తెచ్చారు. ఎన్నో విలువైన గ్రంథాలను రచించి తెలంగాణ ప్రాంతానికి ఎంతో గౌరవాన్ని సంపాదించి పెట్టారని అన్నారు. మాజీ మంత్రి వెంట బ్రాహ్మణ పరిషత్ రాష్ట్ర సభ్యులు గోపాల శర్మ, బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## ప్రజావిజ్ఞప్తి

తొలి సమయం, వనపర్తి, సెప్టెంబర్ 19వనపర్తి పట్టణ గాంధీ చౌక్ సబ్ పోస్ట్ ఆఫీస్ గత 58 సంవత్సరాలుగా ప్రజలకు సేవలందిస్తూ వచ్చింది.ఇటీవల జిల్లా కలెక్టర్ కార్యాలయంలోకి రాత్రికి రాత్రి ప్రజాభిప్రాయం లేకుండా తరలించబడింది.దీంతో గాంధీచౌక్, పాతకోట, హరిజనవాడ, గాంధీనగర్, చాకలి వీధి, బ్రాహ్మణ వీధి, పాత బజార్ %డ% చిట్యాల పరిసర గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ప్రత్యేకంగా వృద్ధులు, మహిళలు, చిన్న వ్యాపారులు, రైతులు పోస్టల్ సేవలపై ఆధారపడి ఉన్నారు.. కాబట్టి ప్రజల తరఫున అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థ రాష్ట్ర కార్యదర్శి జిటి శ్యామ్ గారు వనపర్తి పోస్టల్ సూపరింటెండెంట్ గారిని సంప్రదించి సబ్ పోస్ట్ ఆఫీస్ ను తిరిగి గాంధీ చౌక్ లో పునరుద్ధరించమని విజ్ఞప్తి చేయడమైనది.

**అల్లం సాయి చిత్రపటానికి నివాళులర్పించిన బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యుడు మర్తినేని ధర్మారావు**



తొలి సమయం దంతాలపల్లి సెప్టెంబర్ 19:దంతాలపల్లి మండల కేంద్రానికి చెందిన బిజెపి జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు అల్లం సాయి ఇటీవల మరణించగా, నేడు దంతాలపల్లి ఫంక్షన్ హాల్ లో జరిగిన అల్లం సాయి దశదినకర్మ సంస్మరణ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యుడు మార్తినేని ధర్మారావు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లం సాయి క్రమశిక్షణకు మారుపేరు, మృదుస్వభావి ,పార్టీలో చేరినప్పటి నుండి మంచి క్రమశిక్షణ గల సైనికుడిలా పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ ఎనలేని సేవలు అందించాడని కొనియాడారు ,అతని మరణం పార్టీకి తీరని లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు, ఇట్టి కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పార్టీ కార్యకలపల్లో వెన్నంటి ఉంటూ అతని సేవలను మరవలేము అనీ అన్నా రు, జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్ గౌడ్ మాట్లాడుతూ తను గత 18 సంవత్సరముల నుండి నాతో పార్టీ కార్యాకలాపాలలో చురుకుగా, ఇచ్చిన కార్యచరణ లను పాటిస్తూ ఒక మంచి నాయకుడిగా ఏదిగినాడని, ఇట్టి నాయకత్వపు లక్షణాలు ఉన్న ఒక గొప్ప వ్యక్తిని పార్టీ కోల్పోవడం ఎంతో బాధాకరమని అన్నారు, ఈ కార్యక్రమంలో అల్లం సాయి బంధుమిత్రులు మరియు స్నేహితులు, గ్రామ ప్రజలు తండోపతండాలుగా అతనికి నివాళులు అర్పించి సంతాపం తేలిపారు, కార్యక్రమంలో పార్టీ నాయకులు రాంబాబు ,అశోక్ ,మదన్ ,గ్రామ మాజీ సర్పంచ్ కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు



వనపర్తి జిల్లా తొలి సమయం, వనపర్తి, సెప్టెంబర్ 19నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ కేంద్రంలో సెప్టెంబర్ 28వ తేదీన %దీ=రా% పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ రానున్న నేపథ్యంలో మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వి శ్రీనివాస్ గౌడ్ ,మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్ధన్ రెడ్డి, జైపాల్ యాదవ్ స్థానిక నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించి, సభ స్థలాన్ని పరిశీలించడం జరిగింది.

# అంతిమంగా ఆదివాసీలదే విజయం

**"జరిగిన పోరాటాలు జరిగిన పోరాటాలన్నింటిలోనూ అంతిమంగా విజయం ఆదివాసీల దేనని, రాజ్యాంగ సవరణ జరుగలేదు 342 ఆర్టికల్ ద్వారా లంబాడాలు ఎస్టీ జాబితాలో చేరలేదు,అక్రమంగా ఎస్టీ జాబితాలో చొరబడి 49సంవత్సరాల నుండి 5వ షెడ్యూల్ చెందవలిసిన సమస్త రిజర్వేషన్ ఫలితాలు లంబాడాలు ఎగిరేసుకొని పోతున్నారని, చట్ట బద్ధతలేని లంబాడాలపై ఇది అంతిమ పోరాటం అని ఆదివాసి ఐక్య కార్యాచరణ సమితి ఛైర్మెన్ చుంచు రామకృష్ణ, మరియు తుడుదెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మైపతి అరుణ్ కుమార్ అన్నారు"**




- **సెప్టెంబర్ 28 బహిరంగ సభకు, 2017 జరిగిన సభ కంటే రెట్టింపు జనసమీకరణతో ఐక్యతను చాటాలని పిలుపు నిచ్చిన జాక్ ప్రతినిధులు**
- **శాంతియుతంగా, రాజ్యాంగబద్ధంగా, ప్రజాస్వామ్య పై గౌరవంగా న్యాయపోరాటం చేస్తున్నాం, ఆదివాసీలకు సబ్బండ సామాజిక వర్గాలు సపోర్ట్ చేస్తున్నారు**
- **ముఖ్యంగా ఆదివాసి యువత బాధ్యతగా భద్రాచలం భాహిరంగ సభను విజయవంతం చెయ్యాలి**





**తొలి సమయం డెస్క్ హైదరాబాద్ సెప్టెంబర్ 19:** భద్రాద్రి కొత్తగూడెం పినపాక నియోజకవర్గం గుండాల మండల కేంద్రంలోని సంతలో ఈనెల సెప్టెంబర్ 28 చలో భద్రాచలం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, సన్నాహక సమావేశం బిసనప విష్ణు అధ్యక్షతన ఆదివాసి ఐకాసా చైర్మన్ చుంచు రామకృష్ణ, తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మహిపతి అరుణ్ కుమార్ పిలుపు నిస్తూ మాట్లాడారు ముందుగా ఏపల గడ్డ పగిడిద్దరాజు గద్దెల వద్ద పూజలు చేసారు. ప్రాధాన పూజారి ు ఆధ్వర్యంలో వారు మాట్లాడారు.మన ఆదివాసీ వీరులు కొమరం భీమ్, సోయం గంగులు, బిర్సా ముండ పోరాటాలు మనకు స్ఫూర్తి అన్నారు, వాళ్ళ ఏ కోర్టు మెట్లు ఎక్కలేదు కాని అంతిమంగా విజయం సాధించారు అన్నారు, క్రిమినల్ ట్రైబ్స్ గా డిబేట్ లో స్వతహాగా లంబాడాలే ఒప్పుకునే మానసిక స్థితికి వచ్చారని అన్నారు. చుంచు రామకృష్ణ ను టార్గెట్ చేస్తూ మొత్తం లంబాడా విద్యుత్ ఉద్యోగులు డ్యూటీకి వెళ్లకుండా కుట్రలు చేస్తున్నారని, అన్నారు, ముక్యంగా యువత బాధ్యతగా భద్రాచలం బహిరంగ సభను జయప్రదం చేయాలని అన్నారు..

**చత్తీస్గడ్, మహారాష్ట్ర కర్ణాటక నుండి వలస వచ్చిన లంబడాల పై పరిశీలన చేసి వాళ్ళఎస్టీ సర్టిఫికట్ రద్దు చేయాలి.**

చతిస్గడ్ నుండి వచ్చిన గొత్తి కోయలను ఎస్టీలుగా గుర్తించడానికి ఎదురైన అభ్యంతరాలు లంబాడాలకు వర్తించవా, అని ప్రశ్నించారు, 40 లక్షల జనాభాను అశాస్త్రీయంగా పెంచుకున్న లంబాడాల జనాభా సంఖ్యపై ఆరాతియ్యాలని డిమాండ్ చేస్తూ.. గుండాల మండల ఎమ్మార్వో కు వినతి పత్రం ఇచ్చారు, చతిస్గడ్ మహారాష్ట్ర కర్ణాటక రాష్ట్రాల నుంచి వచ్చిన లంబాడాలు దొంగ దారిన సర్టిఫికెట్లు సంపాదించి ఐదవ షెడ్యూల్ ఆదివాసీల ఆస్తిత్వాన్ని కనుమరుగు చేస్తున్నారని అన్నారు. సుప్రీం కోర్టులో లంబాడాలు ఎస్టీ లు కాదు అని అన్ని ఆధారాలు సమకూర్చమని, లంబాడాలు ఎస్టీ జాబితా నుండి తొలిగి పోవడం కాయం అని కుండబద్దలు కొట్టారు. ఈ కార్యక్రమం లో జాక్ వైస్ ప్రసిడెంట్ కోడెం వెంకటేశ్వర్లు ఆదివాసీ స్టీరింగ్ కమిటీ సభ్యులు కుర్సం సీతారాములు.అరేం అప్పయ్య పగిడిద్దరాజు ప్రాధాన పూజారి, సనప కోటేశ్వర రావు, ఆదివాసీ సంక్షేమ పరిషత్ అధ్యక్షులు చంద్రయ్య, రమణ బాబు వొగబోయిన చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా పదోన్నతి సన్మాన కార్యక్రమం



తొలి సమయం పెబ్బేరు సెప్టెంబర్ 19 పెబ్బేరు మండలంలోని రంగాపూర్ ప్రాథమిక పాఠశాలలో ఇటీవల పదోన్నతి పై స్కూల్ అసిస్టెంట్ సోషల్ స్టడీస్ గా జెడ్పిహెచ్ఎస్ అజ్జకొల్లు వెళ్లిన ఈశ్వర్ గౌడ్ సార్ ను పాఠశాలఉపాధ్యాయ బృందం జెడ్పిహెచ్ఎస్ రంగాపూర్పాఠశాలఉపాధ్యాయ బృందం పిఎస్ రంగాపూర్ బీసీ ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ ,విద్యార్థులు ఘనంగా సన్మానించడం జరిగినది .ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎస్ జయ రాములు గారు పాల్గొని ఈశ్వర్ గౌడ్ సార్ గారి సేవలను కొనియాడారు. భవిష్యత్తులో విద్యార్థుల విద్యార్థులకు సేవ చేయాలని ఈ మండలంలో సారు సేవలు అవసరం కనుక రావాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మూడు పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు అంగన్వాడి టీచర్స్, పాఠశాల పిల్లల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థుల చే ప్రదర్శించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

## హెూంగార్డ్ సిబ్బందికి రైన్ కోట్స్, ఉలెన్ జాకెట్స్ అందించిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్.



తొలి సమయం మహబూబాబాద్ సెప్టెంబర్ 19: మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ , మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో హెూంగార్డ్ ఆఫీసర్స్ సిబ్బందికి డీజీపీ కార్యాలయం నుండి వచ్చిన రైన్ కోట్స్, ఉలెన్ జాకెట్స్ ఎస్పీ చేతుల మీదగా అందించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ,హెూంగార్డు సిబ్బందికి విధి నిర్వహణలో కానీ వ్యక్తిగతంగా కానీ ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తెలపాలని సూచించారు. సమస్యల పరిష్కారానికి ముందుంటామన్నారు, యూనిఫాం సర్వీస్ డెలివరీలో అందరూ సమానమని అందరము ఒకే కుటుంబ సభ్యులకు సంబంధించిన వారిమని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్.ఐ భాస్కర్, హెూమ్ గార్డ్ ఆఫీసర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

దిన పత్రిక
తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!

శనివారం 20 సెప్టెంబర్ 2025

### బిఆర్ఎస్ పార్టీ పెబ్బేరు పట్టణ అధ్యక్షుడు వి దిలీప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం





తొలి సమయం సమయం పెబ్బేరు సెప్టెంబర్ 191. పెబ్బేర్ పట్టణంలో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉంది2. పెబ్బేర్ పట్టణంలో మొత్తం 9 ఫిల్టర్ వాటర్ లు ఉండగా అందులో రెండు మాత్రమే పని చేస్తున్నాయి. మిగతా 7 త్వరగా రిపేర్ చేసి పట్టణవాసులకు నీటి దాహాన్ని త్వరగా తీర్చాలి 3. మిషన్ భగీరథ వాటర్ రావడం లేదు 4. 1 నుంచి 12 జంగల్ కటింగ్ చేయడం లేదు 5. గత ప్రభుత్వం టెండర్ లైన, అగ్రిమెంట్ అయిన వర్కులు కూడా మొదలు పెట్టలేదు 6. గలు ప్రభుత్వంలోనే రోడ్ వెడల్పు చేయడం జరిగింది, దాదాపు 140 ఇండ్లు తొలగించడం జరిగింది, కానీ ఒకటి రెండు ఇంట్లో కోసం ఒక సైడ్ బీటి రోడ్ ని, %ఎవత్‌థీుశ్రీ శ్రీఅస్త్రష్ట్ర-అఅస్త్ర% ని ఆపడం వలన ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు దీనికి నిధులు ఉండి కూడా ఎందుకు పనులు చేయలేకపోతున్నారు 7. వనపర్తి రోడ్ విస్తరణలో ఇల్లు కోల్పోయిన వారికి %జూయిజూ% కాలువ పక్కల స్థలం కేటాయించిన గత ప్రభుత్వం ఇప్పటిదాకా మీరు అటు నిర్వాహకులకు మీరు ఎందుకు స్థలాలు కేటాయించలేదు,

8, డబుల్ బెడ్ రూమ్ కాలనీలో చెత్త చెదారం తొలగించి వాటర్ ప్లాంట్ నెలకొల్పాలి, అదేవిధంగా డబుల్ బెడ్ రూమ్ నూతన అధ్యక్షుడుగా ఎన్నికైన శివ మరియు ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన నగేష్ ను బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున సన్మానించడం జరిగింది,

ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రే స్వామి మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ పున్నా విశ్వరూపం మాజీ కౌన్సిలర్ పార్వతి శంకర్ నాయుడు శివశంకర్ గౌడ్ ఎండీ మాజీద్ సొప్పరి బీచుపల్లి ,శేఖర్ గౌడ్, మేకల ఎల్లయ్య, సాయిరెడ్డి, శాంతన్న, ద్యరంగుల శ్రీను, వీరబోజాచారి, సంతోష్, యాదగిరి గౌడ్, వేణు, బస్వరాజ్ గౌడ్, సంబు రాము, సహదేవుడు, సంబు ప్రకాష్, వసంత్, ఎర్రం సిద్దు, మన్యం,నరేష్, వెంకటేష్, అకిల్ చారి,బీసన్న, కురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

### సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన గ్రామ కాంగ్రెస్ నాయకులు.




తొలి సమయం పెబ్బేరు సెప్టెంబర్ 19 పెబ్బేరు మండలంలోని సూగూరు గ్రామంలో ఎమ్మెల్యే తుడిమేగా రెడ్డి ఆదేశాల మేరకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు సూగూరు గ్రామ కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేయడం జరిగింది. 1.కదిరె చంద్రకాంత్ 19,000/- వేల రూపాయలు 2. బచ్చి గారి స్వామి 14,500/-రూపాయలు 3. బజారి శ్రీనివాసులు 34,000/- వేల రూపాయలు 4. ఆడెం బాలకృష్ణ 16,000/- వేల రూపాయలు పంపిణీ చేయడం జరిగింది.చెక్కులు తీసుకున్న వారు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మార్కెట్ డైరెక్టర్ నరసింహనాయుడు కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుచ్చన్న, రామ లక్ష్మణ్, మండగిరి రాముడు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలయ్య, షణ్ముఖి, హరిజన్ కురుమన్న, హరిజన్ సత్తి, కుమ్మరి శివ, నర్సోజి, డోలు బలరాం తదితరులు పాల్గొన్నారు.

### నాటుసారా స్థావరాలపై విస్తృత దాడులు



తొలి సమయం సెప్టెంబర్ 19 మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల డోర్నకల్ మండలంలోని అమ్మపాలెం, రామకుంట తండా,తోడేళ్లగూడెం, డోర్నకల్ మరియు తెల్లబండ తండా గ్రామాలలోమహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్, వరంగల్ ఎన్ఫోర్స్మెంట్ %ఁ% డి టి ఎఫ్- మహబూబాబాద్ టీంలు సంయుక్తంగా సారాయి స్థావరాలపై దాడులు నిర్వహించినారు . ఇట్టి దాడుల్లో (05) మంది ముద్దాయిలను అదుపులో కి తీసుకుని వారి పై కేసులు నమోదు చేసినారు, తదుపరి వారిని తాసిల్దార్ ముందు బైండోవర్ చేసినారు మరియు (14) లీటర్ల సారాయి స్వాధీనం చేసుకుని (900)లీటర్ల సారాయి తయారీకి ఉపయోగించే చక్కర పానకం ధ్వంసం చేసినారు.ఇట్టి దాడులలో ఎక్సైజ్ సిఐ లు సిహెచ్. నాగేశ్వర్ రావు, సిహెచ్. నీరజ, మరియు ఎస్సైలు జి, చంద్రశేఖర్, ఐ. అశోక్ కుమార్ %ఁ% ఆర్.కిరీటి, హెడ్ కానిస్టేబుల్ మధు, కానిస్టేబుళ్లు యాదగిరి,వెంకటరమణ, శ్రీను,నర్సింగరావు మరియు ఇబ్రహీం పాల్గొన్నారు.

### శ్రీరంగాపూర్ కు కొత్త ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన హిమబిందు




తొలి సమయం శ్రీరంగాపూర్ సెప్టెంబర్ 19 శ్రీరంగాపూర్ మండల నూతన ఎస్సైగా హిమబిందు శుక్రవారం బాధ్యతలుస్వీకరించారు. ఇక్కడ పని చేసిన ఎస్ఐ రామకృష్ణ గద్వాల జిల్లా విఆర్ కు బదిలీ అయ్యారు. ప్రజలందరూ శాంతిభద్రతలకు పరిరక్షణకు సహకరించాలని కొత్త ఎస్సై కోరారు ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ, ఫిర్యాదు దారులకు సరైన న్యాయం అందించడానికి కృషి చేస్తానని తెలిపారు

# కిడ్నీ సమస్యలకు కొత్త చికిత్సలు

**కిడ్నీలో ఏర్పడే రాళ్ల దగ్గరి నుంచి క్యాన్సర్ల దాకా.., చిన్నపిల్లల్లో వచ్చే కిడ్నీ సమస్యల నుంచి ట్రాన్స్‌ప్లాంటేషన్ దాకా.. కిడ్నీ, దాని అనుబంధ అవయవాలకు సంబంధించిన సమస్యలకు ఒకప్పుడైతే ఓపెన్ సర్జరీ ఉండేది. కాని పెద్ద కోత లేకుండానే కిడ్నీ సంబంధిత సమస్యలకు ఇప్పుడు సర్జరీలు చేస్తున్నారు. ఓపెన్ సర్జరీకి ప్రత్యామ్నాయంగా వచ్చిన లాపరోస్కోపిక్ సర్జరీల కన్నా సౌకర్యవంతమైన, మెరుగైన ఫలితాలను ఇచ్చే రోబోటిక్ సర్జరీలు ఇప్పుడు ఎక్కువ ప్రాచుర్యంలోకి వచ్చాయి.మన శరీరంలోని మలినాలను ఎప్పటికప్పుడు తొలగిస్తూ, శరీరం ఎప్పుడూ పరిశుభ్రంగా, ఆరోగ్యంగా ఉండడానికి దోహదం చేసేవి కిడ్నీలు. ఇవి రోజుకు దాదాపు 2 వందల లీటర్ల రక్తాన్ని శుద్ధి చేస్తాయి. ఈ శుద్ధి ప్రక్రియ ఆగిపోతే శరీరం అంతా అస్తవ్యస్తం అయిపోతుంది. విషపదార్థాలతో నిండిపోతుంది. ఫలితంగా అన్ని అవయవాలూ ప్రభావితమై చివరికి మరణానికి దారితీస్తుంది. అందుకే కిడ్నీలకు వచ్చే జబ్బులను అశ్రద్ధ చేయవద్దు. సాధారణంగా కిడ్నీలో రాళ్ల సమస్య ఎక్కువగా కనిపిస్తుంటుంది. నీళ్లు ఎక్కువగా తాగకపోవడం కొందరిలో కారణమైతే, ఏ కారణం లేకుండా కూడా కొందరిలో రాళ్లు ఏర్పడుతాయి.**







కిడ్నీలో రాళ్లు ఏర్పడటాన్ని నెఫ్రోలిథియాసిస్ లేదా రీనల్ కాలిక్యులై అంటారు. మనదేశంలో దాదాపు 15కోట్ల మంది ఈ సమస్యతో బాధపడుతున్నట్టు అంచనా. ప్రతి వెయ్యిమందిలో ఇద్దరు ఈ వ్యాధికి గురవుతున్నారు. పరిసరాల ప్రభావం, ఆహారపు అలవాట్లు ఈ వ్యాధికి దారితీస్తున్నాయి. దీనికి వంశపారంపర్య కారణాలు కూడా ఉన్నాయి. కొన్ని పదార్థాలు చేరడం వల్ల కూడా మూత్రం చిక్కబడి స్ఫటికాలుగా ఏర్పడుతాయి. ఇవే రాళ్లుగా కనిపిస్తాయి. ఈ రాళ్లు 5 మిల్లీమీటర్ల లోపు పరిమాణంలో ఉంటే మూత్రం ద్వారా బయటకు వెళ్లిపోతాయి. ఇలాంటప్పుడు నీళ్లు ఎక్కువగా తాగమని సూచిస్తారు. సైజు ఎక్కువగా ఉంటే మాత్రం మూత్రనాళానికి అడ్డుపడి సమస్య పెద్దదవుతుంది. ఇలాంటప్పుడు సర్జరీ అవసరం అవుతుంది. కిడ్నీలో ఏర్పడిన రాళ్లను తీసేయాలంటే ఇంతకుముందు ఓపెన్ సర్జరీ ఉండేది. 25 ఏళ్ల క్రితం కీ హోల్ సర్జరీ వచ్చింది. ఇప్పుడు కూడా ఈ సర్జరీ మంచి ఫలితాలనే ఇస్తున్నది. ఈ సర్జరీలో కిడ్నీ వెనుక ఒక రంధ్రం పెడతారు. యూరినరీ ప్యాసేజ్ ద్వారా వెళ్లి కిడ్నీలోని రాళ్లను తొలగిస్తారు. ఇటీవలి కాలంలో అందుబాటులోకి వచ్చిన సర్జరీ పీసీఎన్ఎల్ - పర్‌క్యుటేనియస్ నెఫ్రో లిథోటమీ. ఇది ఎండోస్కోపిక్ సర్జరీ. ఈ సర్జరీలో రంధ్రం ద్వారా ఎండోస్కోప్ పంపించి రాయిని బ్రేక్ చేస్తారు.

ఎనీ పర్క్, సూపర్ పర్క్ అనేవి పీసీఎన్ఎల్‌లో వచ్చిన కొత్త టెక్నిక్స్. మినీపర్క్ - ఈ ప్రక్రియలో రంధ్రం సైజు చాలా చిన్నగా ఉంటుంది. 13 ఫ్రెంచ్ కన్నా తక్కువ ఉంటుంది. సూపర్ పర్క్ - ఈ పద్ధతిలో చేసే సర్జరీకి వాడే పరికరానికే సక్షన్ డివైజ్ ఉంటుంది. రాయిని పగులగొట్టిన చేసిన తరువాత దాన్ని బయటకు తీసే ప్రాసెస్ లేకుండా బ్రేక్ చేయగానే అదే పరికరం దాన్ని సక్ చేసేస్తుంది.

**రెట్రోగ్రేడ్ ఇంట్రారీనల్ సర్జరీ (ఆర్ఐఆర్ఎస్)**

దీన్ని కిడ్నీలో ఏర్పడిన రాళ్లు తొలగించడానికి, ట్యూమర్ తీసేయడానికి చేస్తారు. స్కోప్ చివరి భాగం వివిధ రకాల డైరెక్షన్లలో వంగుతుంది. దాంతో రాయిని బ్రేక్ చేయడం సులువు అవుతుంది. పంక్చర్ అక్కర్లేదు. యూరిన్ ప్యాసేజ్ ద్వారా, మూత్రనాళం గుండా కిడ్నీలోకి వెళ్లి రాయిని చిన్న చిన్న ముక్కలుగా పగులగొడతారు. పగిలిన రాయి పొడి (డస్ట్) అంతా యూరిన్ ద్వారా బయటకు వచ్చేస్తుంది. దీన్ని ప్రత్యేకంగా సక్ చేసి తీయనవసరం లేదు. రాయిని పగులగొట్టడానికి లేజర్ పంపిస్తారు ఉపయోగిస్తారు. ఇది పదేళ్లుగా అందుబాటులో ఉంది. 5 ఏళ్ల నుంచి మన దగ్గర చేస్తున్నారు.

**ప్రొస్టేట్ సమస్యలు**

సాధారణంగా పెద్ద వయసు వాళ్లలో వయసు రీత్యా వచ్చే సమస్యల్లో భాగంగా ప్రొస్టేట్ గ్రంథి వాచిపోతుంది. దీన్ని బినైన్ ఎన్‌లార్జ్‌మెంట్ అంటారు. అరవయ్యేళ్ల వయసు వచ్చేసరికి దాదాపు సగం మందిపురుషులు ప్రొస్టేట్ గ్రంథి వాయడం వల్ల బాధపడుతుంటారు. ఎనభయ్యేళ్లు దాటేనాటికి దాదాపు 90 శాతం మంది ఈ సమస్యతో బాధపడుతూ కనిపిస్తారు. క్యాన్సర్ వల్ల కూడా ప్రొస్టేట్‌లో గడ్డ ఏర్పడి దాని సైజు పెరుగుతుంది. ప్రొస్టేట్ గ్రంథి యురెత్రా చుట్టూ అతుక్కుని ఉంటుంది. మూత్రాశయం (బ్లాడర్) నుంచి మూత్రాన్ని బయటకు తెచ్చే నాళం యురెత్రా. ప్రొస్టేట్ సైజు పెరిగినప్పుడు అది యురెత్రాపై ఒత్తిడి కలిగిస్తుంది. దాంతో పదే పదే మూత్ర విసర్జనకు వెళ్లాల్సి వస్తుంది. మూత్ర విసర్జన మొదలవడమే కష్టంగా, సన్నని ధారగా అవుతుంటుంది. బినైన్ ఎన్‌లార్జ్‌మెంట్ అయినట్టయితే టియుఆర్‌పి - ట్రాన్స్ యురెత్రల్ రిసెక్షన్ ఆఫ్ ప్రొస్టేట్ ద్వారా చికిత్స చేస్తారు. ఈ ప్రక్రియలో గడ్డను చిన్న చిన్న ముక్కలుగా చేసి సక్ చేసి ఎండోస్కోపీతో తీసేస్తారు .

లేజర్ ద్వారా కూడా పెద్దగా అయిన ప్రొస్టేట్‌కు చికిత్స అందిస్తారు. హెచ్ఓఎల్ఇపి - హోల్మియం లేజర్ ఎన్యూక్లియేషన్ ఆఫ్ ప్రొస్టేట్ సహాయంతో ట్రీట్ చేస్తారు. ప్రొస్టేట్‌ను మొత్తం తొలగిస్తే అది విడిపోయి బ్లాడర్‌లోకి వెళ్తుంది. మార్సులేటర్ అనే పరికరం ద్వారా దాన్ని బ్లాడర్ నుంచి తొలగిస్తారు. యాంటి ప్లేట్‌లెట్ మందులు, బ్లడ్ థిన్నర్ మందులు తీసుకునేవాళ్లకు ఇది చేస్తారు. గుండెజబ్బులున్నవాళ్లకు ప్రొస్టేట్ సమస్య ఉంటే లేజర్ ద్వారా చేసే ఈ చికిత్స మంచి పరిష్కారం.

**క్యాన్సర్లు**

కిడ్నీ, బ్లాడర్, ప్రొస్టేట్, వ ృషణాలు, పెనిస్‌లలో ఎక్కడ క్యాన్సర్ ఉన్నా మంచి చికిత్సలు ఇప్పుడు అందుబాటులో ఉన్నాయి.
కిడ్నీ, బ్లాడర్, ప్రొస్టేట్ క్యాన్సర్లకు లాపరోస్కోపిక్ సర్జరీ ద్వారా గానీ, రెట్రో పెరిటోనియోస్కోపిక్ సర్జరీ ద్వారా గానీ చికిత్స చేస్తారు.
వీటికన్నా మెరుగైన ఫలితాలు రోబోటిక్ సర్జరీ ఇస్తున్నది.
కిడ్నీ చుట్టూ ఉండే ఖాళీ ప్రదేశాన్ని రెట్రో పెరిటోనియమ్ అంటారు. పొట్టకు పక్కవైపున 3 రంధ్రాలు పెట్టి రెట్రోపెరిటోనియమ్ స్పేస్ ద్వారా లోపలికి వెళ్లి సర్జరీ చేస్తే రెట్రోపెరిటోనియోస్కోపిక్ సర్జరీ అంటారు. ఈ సర్జరీ చేసిన తరువాత 24 గంటల్లో డిశ్చార్జి చేస్తారు.
లాపరోస్కోపిక్ సర్జరీ అంటే పొట్ట భాగంలో రంధ్రాలు పెట్టి, వాటి గుండా వెళ్లి కిడ్నీలకు సర్జరీ చేస్తారు.
కిడ్నీ భాగాన్ని తీసేయడాన్ని నెఫ్రెక్టమీ అంటారు. రాడికల్ నెఫ్రెక్టమీ అంటే మొత్తం కిడ్నీ తీసేస్తారు. పార్షియల్ నెఫ్రెక్టమీ అంటే కిడ్నీలో ట్యూమర్ ఏర్పడిన భాగాన్ని మాత్రమే తీసేస్తారు. ట్యూమర్ చిన్నగా ఉంటే పార్షియల్ నెఫ్రెక్టమీ, పెద్దగా ఉంటే మొత్తం కిడ్నీని తీసేస్తారు.

**ట్రాన్స్‌ప్లాంటేషన్**

కిడ్నీ మార్పిడి సర్జరీలో కూడా ఆధునిక పద్ధతులు అందుబాటులో ఉన్నాయి. ఓపెన్ సర్జరీ చేయనవసరం లేదు. కిడ్నీ మార్పిడిలో అటు దాతకు, ఇటు గ్రహీతకు ఇద్దరికీ సర్జరీ అవసరం అవుతుంది. లాపరోస్కోపిక్ డోనర్ సర్జరీ ద్వారా దాత నుంచి కిడ్నీ సేకరిస్తారు.

ఈ నెఫ్రెక్టమీ 1995లో మొదటి కేసు చేశారు. ఇంకో పద్ధతి రెట్రో పెరిటోనియోస్కోపిక్ డోనర్ నెఫ్రెక్టమీ. అంటే లాపరోస్కోపీలో పొట్ట నుంచి వెళితే, పక్క భాగం నుంచి రెట్రోపెరిటోనియమ్ స్పేస్‌లోకి వెళ్లి కిడ్నీ తీయడం. ఈ సర్జరీ తరువాతి రోజు డిశ్చార్జి చేస్తారు. లాపరోస్కోపీ ద్వారా పొట్ట నుంచి కిడ్నీ దగ్గరికి వెళ్తే వేరే అవయవాలకు గాయం అయ్యేందుకు ఆస్కారం ఉంటుంది. కాని రెట్రోపెరిటోనియల్‌గా వెళ్తే అలాంటి సమస్య ఉండదు.
ఇకపోతే కిడ్నీని స్వీకరించే గ్రహీతకు కూడా 60లలో ఓపెన్ సర్జరీయే చేసేవాళ్లు. ఆ తరువాత లాపరోస్కోపిక్ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ వచ్చింది. ఇప్పుడు రోబోటిక్ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ చేస్తున్నారు. లావుగా ఉన్నవాళ్లకు పెద్ద ఇన్‌సిషన్ అంటే 15 నుంచి 20 సెంటీమీటర్ల కోత పెట్టాల్సి వస్తుంది. దీనివల్ల ఇన్‌ఫెక్షన్ల అవకాశం ఎక్కువగా ఉంటుంది. రక్తం ఎక్కువగా పోతుంది. ఇలాంటి వాళ్లకు రోబోటిక్ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ మంచిది. నాలుగు రంధ్రాలు పెడితే చాలు. కిడ్నీ అమర్చడానికి 5 నుంచి 6 సెంటీమీటర్ల కోత చాలు. ఈ సర్జరీ చాలా కచ్చితత్వంతో చేయవచ్చు. సైడ్ ఎఫెక్టులు తక్కువ.

**చిన్నారుల్లో కిడ్నీ సమస్యలకు..**

యుపిజెఒ - యురెట్రో పెల్విక్ జంక్షన్ అబ్‌స్ట్రక్షన్ ఉన్నపుడు పైలోప్లాస్టీ చేస్తారు. దీన్ని లాపరోస్కోపీ, రోబోటిక్ ద్వారా చేస్తారు. 3 నుంచి 6 నెలల వయసు అయితే ఓపెన్ సర్జరీ చేస్తారు. అంతకన్నా ఎక్కువ ఏజ్ అయితే లాపరోస్కోపీ, రోబోటిక్ చేస్తారు.
రిఫ్లక్స్ సమస్య బ్లాడర్ దగ్గర వాల్వులో లోపం వల్ల వస్తుంది. ఇలాంటప్పుడు యురెటిక్ రీఇంప్లాంటేషన్ సర్జరీ చేస్తారు. ఇది రోబోతో కూడా చేయవచ్చు.
కొందరు పిల్లల్లో మూత్రం వచ్చే రంధ్రం వేరే చోట ఉంటుంది. దీన్ని హైపోస్పాడియాస్ అంటారు. దీనికి కూడా చికిత్స ఇప్పుడు సులువైంది.
పీయువీ - పోస్టీరియర్ యురెత్రల్ వాల్వ్ సమస్యకు కూడా చికిత్స అందుబాటులో ఉంది.
విల్మ్స్ ట్యూమర్ ఉన్నప్పుడు, ఏ కారణం వల్లనైనా కిడ్నీ పాడైతే చిన్న పిల్లల్లో కూడా కిడ్నీ మార్పిడి చేస్తారు.

**రీకన్‌స్ట్రక్టివ్ యూరాలజీ**

కిడ్నీ సంబంధిత నిర్మాణాలు డ్యామేజీ అయితే వాటిని పునర్నిర్మించడం ఇప్పుడు సాధ్యమే. ఇలాంటి సర్జరీలు కూడా ఇప్పుడు చాలా సులభతరం అయ్యాయి. యురెత్రా కుంచించుకుపోవడం (యురెత్రల్ స్ట్రిక్చర్). మూత్రనాళం కుంచించుకుపోవడం (యురెటరల్ స్ట్రిక్చర్) సమస్యలున్నప్పుడు వాటిని రిపేర్ చేయడం కష్టం. అందువల్ల రీకన్‌స్ట్రక్ట్ చేస్తారు. సాధారణంగా ఏవైనా గాయాలు, దెబ్బల వల్ల ఇలాంటి సమస్యలు వస్తాయి. ఇలా డ్యామేజి అయినవాటికి ఇంతకుముందైతే ఓపెన్ సర్జరీ ఉండేది. ఇప్పుడు మినిమల్లీ ఇన్వేసివ్ సర్జరీలు చేస్తున్నారు. ఈ నాళాల్లో ఏర్పడిన బ్లాక్ చిన్నదే అయితే అక్కడి వరకు కట్ చేసి, ఆ పాడైన భాగాన్ని తీసేసి, మిగిలిన రెండు చివరలను తిరిగి అతికిస్తారు. డ్యామేజి పెద్దదైతే చిన్నపేగు లేదా అపెండిక్స్ నుంచి కొంత భాగాన్ని తీసుకుని గ్యాప్‌ని పూరిస్తారు. యురెత్రాలో సమస్య ఉన్నప్పుడు ఎనాస్ట్రోమోసిక్ యురెత్రోప్లాస్టీ చేస్తారు. చెంపలు, బక్కల్ మ్యూకోసా నుంచి గ్రాఫ్ట్ తీసుకుంటారు.
లాపరోస్కోపీ, ఎండోస్కోపీల ద్వారా లోపలి అవయవాలను స్పష్టంగా చూడవచ్చు. అవయవాలను 2 డైమెన్షనల్‌గా చూపిస్తాయి. అయితే వీటికన్నా మరింత స్పష్టంగా చూపించేది రోబోటిక్స్. రోబోకి 3 డైమెన్షనల్ విజన్ ఉంటుంది. అందువల్ల అవయవాలను మరింత స్పష్టంగా చూడవచ్చు. మూడు కోణాల్లో గమనించవచ్చు.
రోబో పరికరం స్ట్రెయిట్‌గా ఉండకుండా అటూ ఇటూ 360 డిగ్రీల కోణంలో తిరగగలుగుతుంది. కాబట్టి కట్ చేయడానికి సులువు అవుతుంది. సంక్లిష్టమైన భాగాల్లోకి కూడా వెళ్లి కట్ చేయడం ఈజీ అవుతుంది. కుట్లు వేయడానికి కూడా కచ్చితత్వంతో వేయవచ్చు. చేతితో కుట్లు వేస్తున్నప్పుడు కొంచె అటూ ఇటూ కదిలే అవకాశం ఉంది. వణికే అవకాశం ఉంది. కాని రోబోటిక్ చేతులతో అలాంటి సమస్య లేదు. కాబట్టి వయసులో పెద్దవాళ్లు కూడా ఏ ఆటంకం లేకుండా చేయవచ్చు. సంక్లిష్టమైన భాగాల్లో కూడా ఇది సరిగ్గా, కచ్చితత్వంతో సర్జరీ చేయగలదు. బ్లాడర్‌కి కూడా రోబో ద్వారా చేస్తారు.

తొలి సమయం
శనివారం 20 సెప్టెంబర్ 2025

# ఈ ఒక్క హోమంతో శత్రువులపై సులభంగా

# విజయం సాధించొచ్చు... దుష్ట శక్తుల పీడ కూడా తొలగిపోతుంది...!

హిందూ మతంలో హోమానికి ఎంతో విశిష్టత ఉంది. హోమానికి మతపరమైన సంబంధమే కాదు.. శాస్త్రీయ పరంగా కూడా సంబంధం ఉంది. పురాణాల కాలం నుంచి నేటి ఆధునిక యుగం వరకు హోమాలు నిర్వహిస్తూ వస్తున్నారు. జాతకాలను నమ్మేవారు.. ప్రతికూల ప్రభావాలు తొలగిపోవాలని కోరుకునేవారంతా, సకాలంలో వర్షాలు కురవాలని హోమాలను నిర్వహిస్తుంటారు. హోమాలలో సుదర్శన హోమానికి ఎంతో ప్రత్యేకత ఉంది. ఈ సుదర్శన హోమం అనేది అగ్నితో కూడిన హిందూ ఆచారం. ఈ హోమంలో పాల్గొన్న వారికి ప్రతికూల ప్రభావం నుంచి విముక్తి లభించడమే కాదు.. శత్రువులపైనా విజయం సాధిస్తారని, దుష్ట శక్తుల పీడ నుంచి విరగడవుతుందని పండితులు చెబుతారు.

అంతేకాదు ఈ హోమం వల్ల మన శరీరం శుద్ధీకరణ జరిగి, శక్తిని, ఆరోగ్యాన్ని పునరుద్ధరించడంలో సహాయపడుతుంది. ఇది మన విజయాన్ని ప్రోత్సహిస్తుంది. ఈ సుదర్శన హోమం మూలం సుదర్శన చక్రానికి రుణపడి ఉంది.అమెజాన్ మొబైల్ ధమాకా ఎ ఇంతకు ముందెప్పుడూ లేనంత తగ్గింపు ధరలతో స్మార్ట్ ఫోన్లు!

పురాణాల ప్రకారం లోకానికి సంరక్షకుడైన విష్ణుమూర్తి చేతిలోని ప్రధాన మానసిక ఆయుధాలలో సుదర్శన చక్రం ఒకటి. లోకంలో ఎదురయ్యే ప్రతికూలతలను తన సుదర్శన చక్రంతో విష్ణువు ముక్కలు చేస్తాడని పెద్దలు చెబుతారు. హిందూ గ్రంథాల ప్రకారం, సుదర్శన చక్రం సూర్య భగవానుడి నుంచి ఉద్భవించింది. ఈ ఆయుధానికి 108 రంపం అంచులు ఉన్నాయని పురాణాల్లో పేర్కొనబడింది. అందుకే సుదర్శన చక్రాన్ని కోటి సూర్యప్రభల శక్తిని కలిగి ఉన్న శక్తింతమైన ఆయుధంగా పేర్కొంటారు.

**సుదర్శన హోమం ఎవరు చేయాలి?**

ఈ సుదర్శన హోమం పురుషులు, స్త్రీలు ఎవరైనా చేయొచ్చు.
ఈ హోమం వల్ల దుష్ట శక్తుల పీడ తొలగిపోతుంది.
బలమైన శత్రువులపై విజయం సాధించొచ్చు.
ఆరోగ్య సమస్యల నుంచి బయటపడొచ్చు.
'ఓం నమో భగవతే మహా సుదర్శనాయ దీప్త్రే జ్వాలాపరీతాయ సర్వదిగ్క్షోభనకారాయ బ్రాహ్మణేపర జ్యోతిషే హమ్ పహత్ స్వాహా

**సుదర్శన హోమం వల్ల కలిగే ప్రయోజనాలు..**

ఈ హోమం వల్ల ఐశ్వర్యం, శ్రేయస్సు పొందొచ్చు.

ఇది మనలోని హానికరమైన, విషపూరితమైన శక్తులను శుద్ధి చేయడంలో సహాయపడుతుంది. సుదర్శన హోమం చేయడం వల్ల మీరు కోరిన కోరికలన్నీ నెరవేరుతాయి. ఈ హోమం వల్ల దీర్ఘకాలిక సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది.

**సుదర్శన హోమం ఎప్పుడు, ఎక్కడ చేయాలి?**

ఈ సుదర్శన హోమాన్ని ఏకాదశి, ద్వాదశి, పూర్ణిమ రోజున చేయొచ్చు. వారంలోని ఏడు రోజులలో బుధవారం, శనివారాలలో చేయడం వల్ల సుదర్శన హోమం ప్రయోజనాలు పుష్కలంగా లభిస్తాయి. ఈ హోమాన్ని శ్రీ మహా విష్ణు దేవాలయంలో పూజారి ఆధ్వర్యంలో జరగాలి. ఒకవేళ మీ ఇంట్లో జరపాలంటే పండితులను సంప్రదించాలి.

**ఎలా చేయాలంటే..**

సుదర్శన మంత్ర జపం పఠనంతో ఈ హోమం ప్రారంభమవుతుంది.
సుదర్శనాయ నామంతో ప్రారంభమై నారాయణ కృపవ్యూహ తేజశ్చక్రాయ నామంతో ముగిసే సుదర్శన అష్టోత్తరం పారాయణ జరుగుతుంది.
హోమంలో పాల్గొన్న పూజారి మిమ్మల్ని ఆశీర్వదించడానికి దేవతల్ని పిలిచేందుకు సుదర్శన హోమ మహా సంకల్పాన్ని తీసుకుంటాడు.
పూజారి కుంభం, వరుణుడు, లక్ష్మీదేవి, నారాయణుడు, సుదర్శన దేవతలతో సహా అన్ని దేవతలను ఆవాహన చేసి షోడశోపచార ఆరాధన చేస్తారు.
ఆ తర్వాత 108 సార్లు ఆహుతితో చేసిన శ్రీ సుదర్శన షడక్షరితో హోమం ప్రారంభిస్తారు. అన్ని ఆహుతుల తర్వాత హోమం ముగింపు, పూర్ణాహుతి జరుగుతుంది. హోమంలోని భస్మాన్ని నుదుటిపైన ధరించడంతో హోమం ముగుస్తుంది.

**ఈ హోమానికి కావాల్సిన సామాగ్రి..**

సుదర్శన హోమానికి ప్రధానంగా కావాల్సింది సుదర్శన యంత్రం. దీన్ని



సుదర్శన మంత్ర జపంతో పూజిస్తారు. హోమం కోసం వెన్న, మూలికలు, కొన్ని చెట్ల కర్రలతో సహా హోమ సామాగ్రి అవసరం. వీటిని శక్తివంతమైన మంత్రోచ్ఛారణలతో పాటు అగ్నిలో సమర్పించాలి. వీటితో పాటు సుదర్శన భగవానుడికి నైవేద్యాలలో పండ్లు, పువ్వులు, అగర్ బత్తీలు, నైవేద్యం ప్రసాదంగా పెట్టాలి. సుదర్శన యజమాని అయిన విష్ణువు పూజలో తులసి ఆకులు ఉండేలా చూసుకోవాలి. ఈ హోమానికి అయ్యే ఖర్చు అర్చకులు, ఇతర వస్తువులతో పాటు కలిపి మొత్తం రూ.10 వేల వరకు అవుతుంది. ఆయా ఆలయాలను బట్టి అదనపు రుసుం కూడా ఉండొచ్చు.

# అమరనాథ్ గుహల్లో ఇప్పటికీ వీడని మిస్టరీలెన్నో...!



**హిమ గిరుల్లో సంవత్సరంలో కేవలం రెండు మాసాలు మాత్రమే దర్శనమిచ్చే అమరనాథ హిమ లింగం సహజంగా వెలుస్తుందా.. అది సాక్షాత్ శివయ్య స్వరూపమేనా? కైలాస నాథుడు కొలువయ్యాడని నమ్మే అమరనాథ్ యాత్ర గురిచి ఇప్పటికీ వీడని మిస్టరీలెన్నో ఉన్నాయి.. ఆ విశేషాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం...**

హిందూ మతాన్ని విశ్వసించే వారంతా పరమేశ్వరుడిని ఎంతో భక్తి శ్రద్ధలతో పూజిస్తారు. శివయ్యను కొలిచే వారిలో ప్రతి ఒక్కరూ తమ జీవితంలో కనీసం ఒక్కసారైనా అమరనాథ్ యాత్ర చేయాలని.. జమ్మూ కాశ్మీర్ హిమాలయాల్లోని అమరనాథ్ గుహల్లో మంచు రూపంలో కొలువైన కైలాసనాథుడిని దర్శించుకోవాలని శివ భక్తులు తమ ప్రాణాలను పణంగా పెట్టి మరీ వెళ్తారు. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 17వ తేదీ నుంచి రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయి. అమరనాథ్ యాత్రకు వెళ్లాలనే ఆసక్తి ఉన్నవారు అమరనాథ్ బోర్డ్ అధికారిక వెబ్‌సైట్‌లో లేదా దేశవ్యాప్తంగా ఉండే పలు బ్యాంకు శాఖల్లో తగిన రుసుము చెల్లించి తమ వివరాలను నమోదు చేసుకోవాలి. దక్షిణ కాశ్మీర్‌లోని హిమాలయాల్లో 3,880 మీటర్ల ఎత్తులో ఉండే అమరనాథ్ క్షేత్రాన్ని దర్శించుకునేందుకు ఈ ఏడాది జులై 1వ తేదీ నుంచి యాత్ర ప్రారంభం కానుంది. ఆగస్టు 31వ తేదీన ఈ యాత్ర ముగియనుంది. అంటే మొత్తం 62 రోజుల పాటు ఈ అమరనాథ్ యాత్ర కొనసాగింది. ఇదిలా ఉండగా అమరనాథ్ యాత్ర గురించి ఇప్పటికీ అంతుచిక్కని రహస్యాలెన్నో అలానే ఉండిపోయాయి. ఎంత టెక్నాలజీ పెరిగినా.. వాటి గురించి తెలుసుకునేందుకు ఎంత ప్రయత్నించినా ఎవ్వరికీ సాధ్యపడలే. ఈ సందర్భంగా అమరనాథ్ యాత్ర గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం...

**అప్పటి పావురాలు ఇప్పటికీ సజీవంగా..**

హిందూ పురాణాల ప్రకారం, కైలాసనాథుడు అమరనాథ్ గుహలోనే పార్వతీ దేవికి 'అమరత్వం' మంత్రాన్ని వివరించాడు. పరమేశ్వరుడు పార్వతీదేవికి అమరత్వం గురించి వివరించే సమయంలో ఆ గుహలో రెండు పావురాలు కూడా ఆ మంత్రాన్ని విన్నాయి. అందుకే ఈ జంట పావురాలు ఇప్పటికీ అదే గుహలో సజీవంగా ఉన్నాయి. శివయ్య చెప్పే 'అమరత్వం' రహస్యం విన్న వారికి మరణం అనేది ఎప్పటికీ సంభవించదు.పరమేశ్వరుడు మూడో కన్ను తెరవడం వల్ల ఏర్పడిన అగ్ని వల్ల ఈ గుహ ఏర్పడిందని పురాణాల ద్వారా తెలుస్తోంది. ఇక్కడ ఉండే శివలింగం సహజంగానే పెరుగుతుంది. అందుకే ఈ లింగాన్ని 'స్వయంభూ లింగం' అని అంటారు. పరమేశ్వరుడు భూమి, నీరు, గాలి, నిప్పు, ఆకాశం అనే పంచ భూతాలను ఇక్కడే వదిలిపెట్టారని, అందుకే ఈ ప్రాంతాన్ని 'పంచతరణి' అని కూడా పిలుస్తారని స్థల పురాణంలో ప్రస్తావించబడింది. పరమశివుడు అమరనాథ్ గుహలో జలరూపంలో దర్శనమిస్తాడని భక్తులు నమ్ముతారు. ఈ హిమ లింగాన్ని దర్శించుకునేందుకు ప్రతి సంవత్సరం వేలాది మంది భక్తులు విచ్చేస్తారు.

అమరనాథ్ గుహకు చేరుకునే ఆరు కిలోమీటర్ల దూరంలో ఐదు ప్రాంతాలను పంచభూతాల పేర్లతో పిలుస్తారు. అమరనాథ్ వద్ద ప్రవేశించే పంచ(ఐదు) నదులు... శివయ్య జటాజూటం నుంచి ప్రవహించాయని నమ్ముతారు. అమరనాథ్ గుహలోని శివ లింగం దగ్గర నుంచి ఎప్పుడూ నీరు ప్రవహిస్తూనే ఉంటుంది. ఈ నీరు ఎక్కడి నుంచి ప్రారంభమవుతుంది... ఎలా వస్తుందనేది ఇప్పటికీ మిస్టరీగానే మిగిలిపోయింది. ఈ అమరనాథ్ గుహ సుమారు 5 వేల సంవ్సరాల కంటే పురాతనమైనది.అమరనాథ్ గుహ సాగర మట్టానికి సుమారు 3,800 మీటర్ల ఎత్తులో ఉంటుంది. జమ్మూ నగరానికి 178 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. రైలు లేదా బస్సుల్లో వచ్చేవారు జమ్మూలో దిగి బస్సు లేదా క్యాబ్ ద్వారా 373 కిలోమీటర్ల దూరంలో ఉన్న బల్తాల్ లేదా 260 కిలోమీటర్ల దూరంలో ఉన్న పహల్గామ్‌కు చేరుకోవాలి.

# అక్కడ కొలువైన అమ్మవారికి శిరస్సు ఉండదు.. ఎందుకో తెలుసా...

**సాధారణంగా మనం ఏ గుడికి వెళ్లినా దేవుడి విగ్రహాలు దర్శనమిస్తుంటాయి. ఆ విగ్రహానికి శిరస్సు నుంచి పాదాల వరకు పూర్తి రూపం కనిపిస్తుంది. కానీ విశాఖ జిల్లాలోని ఆ గుడిలో మాత్రం అమ్మవారికి శిరస్సు ఉండదు.. ఇంతకీ అక్కడ అమ్మవారికి శిరస్సు ఎందుకు ఉండదు.. అందుకు గల కారణాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం... మనలో ఎవరైనా గుడికి వెళ్తే ఎవరైనా కొబ్బరికాయ కొట్టడం, పండ్లను, పువ్వులను, చీరలను, పట్టు బట్టలను, నైవేద్యాల వంటి వాటిని సమర్పించడం చూస్తూ ఉంటాం. అలాగే ప్రతి ఆలయంలోనూ విగ్రహానికి శిరస్సు నుంచి పాదాల వరకు పూర్తి రూపం ఉంటుంది. కానీ ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ జిల్లాలో మాత్రం కొలువైన అమ్మవారి విగ్రహానికి శిరస్సు అనేదే ఉండదు. ఆ స్థానంలో ఓంకారం అనే రూపంలో దర్శనమిస్తుంది. విచిత్రం ఏంటంటే.. ఈ ఆలయంలో కొలువైన అమ్మవారి పాదాల దగ్గర శిరస్సు ఉంటుంది.**

ఈ అమ్మవారికి కేవలం బిందెడు పసుపు నీళ్లను సమర్పించుకుంటే చాలు.. భక్తుల కోరికలన్నీ తీర్చేస్తుందని చాలా మంది నమ్ముతారు. ఈ సందర్భంగా అంతటి విశిష్టత ఉన్న శ్రీ ఎరుకుమాంబ ఆలయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎక్కడుంది.. ఈ అమ్మవారి ప్రత్యేకతలేంటి.. ఇక్కడ అమ్మవారి శిరస్సు ఎందుకని పాదాల దగ్గర ఉంటుంది.. ఈ అమ్మవారికి పసుపు నీళ్లను మాత్రమే ఎందుకు సమర్పిస్తారనే పూర్తి విశేషాలను ఇప్పుడు తెలుసుకుందాం...

హిందూ పురాణాల ప్రకారం, అమ్మలగన్న అమ్మ ఆది పరాశక్తిగా పరిగణిస్తారు. అమ్మవారికి అనేక రూపాలున్నాయి. అమ్మవారు ఒక్కో గ్రామంలో ఒక్కో రూపంలో కొలువై ఉంటారు. అంతేకాదు అమ్మవారు కొన్ని ప్రాంతాల్లో స్వయంభువుగా వెలిసి భక్తుల కోరికలను తీరుస్తూ మనకు దర్శన భాగ్యం కలిగిస్తారు. అలాంటి అమ్మవారిలో ఒకరే విశాఖపట్నం జిల్లా అక్కయ్యపాలెం సమీపంలోని దొండపర్తిలో వెలసిన శ్రీ ఎరుకుమాంబ అమ్మవారు. ఈ అమ్మవారు మూడో శతాబ్దంలో వెలిసినట్లు పెద్దలు చెబుతారు. కేవలం విశాఖ వాసులకే కాకుండా ఉత్తరాంధ్రలోనే ఈ అమ్మవారిని సత్యం చెప్పే తల్లిగా శ్రీ ఎరుకుమాంబను కొలుస్తారు.

**మే నెలలో పుట్టిన వ్యక్తులు మొండిగా ఉంటారా?**


**వీరి లక్షణాలు ఎంత విభిన్నంగా ఉంటాయో చూడండి...**

**గౌరీ స్వరూపంగా..**

ఇక్కడ కొలువై ఉన్న అమ్మవారి వెనుక భాగంలో శ్రీ చక్రం ఉందని భక్తులు చెబుతారు. ఈ అమ్మవారిని గౌరీ స్వరూపంగా భావిస్తారు. ఒకప్పుడు రైల్వేస్టేషన్ పక్కనే ఉన్న వైర్‌లెస్ కాలనీలో ఎరుకుమాంబ అమ్మవారు పూజలందుకునే వారని స్థానికులు చెబుతున్నారు. అయితే రైల్వేస్టేషన్ నిర్మాణ సమయంలో ఆ గ్రామాన్ని వదిలి అందరూ వెళ్లిపోయారు. ఆ సమయంలో అమ్మవారిని గ్రామస్తులందరూ అక్కడే వదిలేసి వచ్చారు. అయితే భక్తులు ఎక్కడ ఉంటారో.. తాను అక్కడే ఉంటానని అమ్మవారికి కొందరికి కలలో కనిపించి చెప్పారని స్థానికులు చెబుతుంటారు.

**శిరస్సు ఎందుకు ఉండదంటే..**

స్థానికులు తెలిపిన వివరాలు, స్థల పురాణం ప్రకారం.. గౌరీ స్వరూపమైన ఈ అమ్మవారి విగ్రహాన్ని ఎద్దులబండి మీద ఉంచి తీసుకొస్తున్నప్పుడు.. అది ఆగిన చోట అమ్మవారికి ఆలయం కట్టాలని అప్పటి పెద్దలు నిర్ణయించుకున్నారట. ఆ సమయంలోనే అమ్మవారి విగ్రహం నుంచి శిరస్సు వేరు పడిందట. అలా వేరు పడిన శిరస్సు అతికించేందుకు ప్రయత్నించినా అస్సలు సాధ్యపడలేదట. ఆ సమయంలో భక్తులు అమ్మవారిని వేడుకొంటుండగా.. తన కాళ్ల దగ్గరే శిరస్సు పెట్టి.. కంఠం దగ్గర పసుపు నీళ్లు పోస్తే చాలు చల్లని దీవెనలు అందిస్తానని ఎరుకుమాంబ అమ్మవారు భక్తులకు చెప్పారట. అప్పటి నుంచి ఆ గుడికి వెళ్లిన ప్రతి ఒక్కరూ బిందెడు నీళ్లను సమర్పించుకుంటూ తమ మొక్కులు తీర్చుకుంటున్నారు. కలియుగంలో ప్రజల సంక్షేమాన్ని కోరుతూ వెలసిన దేవతల్లో




ఎరుకుమాంబ ఒకరు. ఈ అమ్మవారికి బుధవారం రోజున పవిత్రమైన పసుపు నీళ్లను ఎవరైతే సమర్పిస్తారో.. వారి కోరిన కోరికలన్నీ కచ్చితంగా తీరుతాయని నమ్ముతారు. అందుకే ఉత్తరాంధ్రతో పాటు ఇతర ప్రాంతాల నుంచి కూడా ఇక్కడ కొలువై ఉన్న అమ్మవారికి స్నానోత్సవ వేడుకలలో హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందుతారు. అంతేకాదు వివాహ సమస్యలతో ఇబ్బంది పడే వారు కళ్యాణ యోగం పొందుతారని చాలా మంది నమ్ముతారు.

# గుడిలో తీర్థం ఎలా తీసుకోవాలి...

**తీర్థాన్ని తీసుకునేటప్పుడు ఎలాంటి నియమాలను పాటించాలంటే... తీర్థం తీసుకునే పద్ధతులు..**

**తీర్థాన్ని తీసుకున్నాక తలకు చేత్తో రాయకండి.. తీర్థం తీసుకునే వేళ ఈ తప్పులు చేయకండి..**



హిందూ మత విశ్వాసాల ప్రకారం, భగవంతుడిని ఆరాధించడం పూర్తయిన తర్వాత తీర్థం తీసుకోవడాన్ని పుణ్య కార్యంగా భావిస్తారు. అందుకే ఏ గుడికి వెళ్లినా ప్రతి ఒక్కరూ పండితుల నుంచి పవిత్ర జలాన్నీ స్వీకరిస్తారు. ఈ తీర్థాన్ని హస్త గోకర్ణ ముద్ర వేసి తీసుకుంటూ ఉంటారు. ఈ ముద్రలో బోటనవేలు చూపుడువేలిని నియంత్రిస్తుంది. చివరి మూడు వేళ్లు మాత్రమే ముందుకు సాగుతాయి. ఈ ముద్రలో భక్తులందరూ భగవంతుని పవిత్ర జలాన్ని తీసుకుని నోటిలో వేసుకోవాలి. తీర్థం తీసుకునేటప్పుడు కొద్దిగానే తీసుకోవాలి. ఈ సందర్భంగా తీర్థాన్ని ఇలాగే ఎందుకు తీసుకోవాలి.. ఆలయంలో తీర్థం తీసుకునే విధానాలు.. తీర్థానికి ఉన్న ప్రాముఖ్యతలేంటో ఇప్పుడు తెలుసుకుందాం...

**తీర్థాన్ని ఎన్నిసార్లు తీసుకోవాలి..**

హిందూ గ్రంథాల ప్రకారం, ఇంట్లో అయినా, ఆలయంలో అయినా పూజ చేసిన తర్వాతే తీర్థాన్ని తీసుకోవాలి. ఇంట్లో అన్నం తినే అవకాశం లేనివారు మూడుసార్లు తీర్థం చేసుకోవాలి. అదే గుడికి వెళ్లినప్పుడు ఒకసారి మాత్రమే తీర్థాన్ని తీసుకోవాలి. ఏకాదశి రోజున ఉపవాసం ఉండే భక్తులందరూ, ఉపవాసం తర్వాతి రోజు సూర్యోదయం వేళ మరోసారి తీర్థం తీసుకోవాలి. అప్పుడే మీ ఉపవాసం ముగింపును సూచిస్తుంది. మీ ఇంట్లో సత్యనారాయణ వ్రతం జరుగుతున్న సమయంలో, ఉదయం పూజ చేసిన వెంటనే పవిత్ర జలాన్ని తీసుకోరాదు. అయితే మహాపూజ లేదా శ్రాద్ధం తర్వాత, సత్యనారాయణ కథ వినడానికి ముందు తీర్థ జలాన్ని తీసుకోవాలి.తీర్థాలలో నాలుగు రకాలుంటాయి. అందులో మొదటి జల తీర్థం.. రెండోది కషాయ తీర్థం.. మూడోది పంచామృత తీర్థం, నాలుగో పానక తీర్థం.. వీటితో పాటు తులసి తీర్థం, బిల్వ తీర్థం, పచ్చకర్పూర తీర్థాలను ప్రత్యేక సందర్భాల్లో పంచుతారు. వీటిని సేవించడం వల్ల మానసిక ప్రశాంతత ఏర్పడుతుంది.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS H-NO 1-6-155/43/45/4
NANDI NAGAR POST : MANDAL DIST : MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101